ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 16, ఆగష్టు 2022 | 16 పేజీలు




2 లో..

# అభివృద్ధిలో మనమే..
# అగ్రగామి

- వైద్యకళాశాలకు మౌలిక వసతులు, నూతన భవనాల కోసం రూ.166 కోట్లు
- విద్యారంగం అభివృద్ధికి మన ఊరు - మనబడి
- సీతారామాతో జిల్లాలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు
- రైతులకు రూ.356.27 కోట్ల రైతుబంధు
- మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఆగస్టు 15 – ప్రభాతవార్త:
అభివృద్ధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా ఉందని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేయడంతో పాటు అనుబంధంగా





ఘటనా స్థలంలో కృష్ణయ్య మృతదేహం



# వేట కొడవళ్లతో..
# వేటాడి..

2 లో..

## తెల్దారుపల్లిలో టీఆర్ఎస్ నేత కృష్ణయ్య దారుణ హత్య

- జాతీయ జెండా ఎగరవేసి వస్తుండగా కాపుకాసిన దుండగులు
- గ్రామ శివారులో వేట కొడవళ్లతో కిరాతకంగా హత్య
- చేతులు నరికి తీసుకెళ్తూ హెచ్చరిక నినాదాలు
- తమ్మినేని కృష్ణయ్య హత్యతో భగ్గుమన్న తెల్దారుపల్లి
- గ్రామంలో టీఆర్ఎస్ శ్రేణుల విధ్వంసం
- తెల్దారుపల్లిలో మోహరించిన పోలీస్ బలగాలు
- నేడు తమ్మినేని కృష్ణయ్య అంత్యక్రియలు
- గ్రామంలో 144 సెక్షన్ విధించిన పోలీసులు



జిల్లా కేంద్రమైన ఖమ్మంకు కూతవేటు దూరంలో ఉన్న తెల్దారుపల్లి గ్రామంలో సోమవారం దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య(65)ను గ్రామానికి చెందిన కొందరు దుండగులు అతి కిరాతకంగా నరికి చంపారు. పక్కగ్రామమైన పొన్నెకల్ నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో గ్రామ శివారుల్లో మాటేసిన దుండగులు ఆటోతో ఢీకొట్టి మరి హత్యకు పాల్పడ్డారు. కృష్ణయ్యను హత్య చేయడంలో పాటు రెండు చేతులు నరికి వాటిని తీసుకెళ్తూ వేరే జెండా పడితే ఎవరికైనా ఇదే గతంటూ హెచ్చరికలు కూడా చేస్తూ వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అదలా ఉండగా కృష్ణయ్య హత్యతో ఉలిక్కిపడ్డ ఆయన అనుచరులు ఆగ్రహంతో గ్రామంలో తీవ్ర విధ్వంసం సృష్టించారు. సీపీఎం నేతల ఇళ్లపై దాడులకు పాల్పడడం తో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా సోమవారం కృష్ణయ్య అంత్యక్రియలు జరగనుండగా గ్రామంలో 144 సెక్షన్ విధించారు.



పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ గ్రామంలో ఉండి శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్నారు.

ఖమ్మం రూరల్
ప్రభాతవార్త

# పాలకుల తీరును ప్రశ్నించకుంటే దేశానికి తీవ్రనష్టం

- రాజ్యాంగస్ఫూర్తికి ప్రజాస్వామ్య విలువలకు బిజెపి తిలోదకాలు
- వజ్రోత్సవాలు మరోమార్పునకు నాంది కావాలి
- స్వాతంత్ర్య వేడుకల అనంతరం విలేకరులతో సిఎల్‌పినేత భట్టివిక్రమార్క



16వ పేజీలో...

# వేట కొడవళ్లతో వేటాడి..

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లా రూరల్ మండల తెల్దారుపల్లిలో టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య(65) దారుణ హ్యాతకు గురయ్యారు. రాజకీయ కక్షల నేపథ్యంలో ఈ హత్యకు దారితీసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో భాగంగా ఉదయం పొన్నెకల్లు గ్రామంలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని ద్విచక్ర వాహనం పై తన స్వగ్రామం తెల్దారుపల్లికి వస్తుండగా ఆరుగురు వ్యక్తులు ఆటోలో వెంబడించి గ్రామశివారులో అత్యంత పాశవికంగా దాడి చేసి హత్య చేశారు. దీంతో తమ్మినేని కృష్ణయ్య అక్కడిక్కడే మృతి చెందారు. హత్య జరిగిన విషయం దావానంలా గ్రామంలో తెలియడంతో మృతుని బందువులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రానైట్ వ్యాపారి తమ్మినేని కోటేశ్వర్‌రావు గత కొంతకాలంగా రాజకీయ కక్ష, కుటుంబ నేపథ్యంలో ఉన్న గొడవలను ఆసారాగా చేసుకుని పథకం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తుల సహకారంతో ఈ హత్య చేయించాడని మృతుని భార్య మంగతాయి, కుమారుడు నవీన్ ఆరోపిస్తున్నారు. తమ్మినేని కృష్ణయ్య, తమ్మినేని కోటేశ్వర్‌రావులు చిన్నానపెద్దనాన కొడుకులు కావడం వీరిలో తమ్మినేని కృష్ణయ్య మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ప్రధాన అనుచరునిగా టీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. తమ్మినేని కోటేశ్వర్‌రావు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు సోదరుడు కావడంతో పాటు పార్టీలోనే కొనసాగుతున్నాడు. గత 30 ఏండ్లుగా తెల్దారుపల్లి గ్రామంలో సీపీఎం ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ సీపీఎం పార్టీకి పంచాయతీ ఏకగ్రీవంగా అవుతూ వస్తోంది. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తమ్మినేని కృష్ణయ్య కృషి చేస్తూ బలమైన నాయకుడిగా ఉన్నాడు. ఇతనిపై దాడి చేసేందుకు పలుమార్లు ప్రయత్నం చేసినప్పటికీ అవి ఫలించకపోవడంతో పథకం ప్రకారం తమ్మినేని కృష్ణయ్యపై వేటకొడవల్లతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్య చేసి ఉండవచ్చని మృతుని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన ఇంటికి అత్యంత సమీపంలోనే ప్రత్యర్థులు దాడి చేసి తమ్మినేని కృష్ణయ్యను హతమర్చారు. గుర్రాలపాడులో అనారోగ్యానికి గురైన వారిని పరామర్శించి తన అనుచరుడు కొప్పుల ముత్తేశం ద్విచక్ర వాహనం తోలుతుండగా వెనకాల తమ్మినేని కృష్ణయ్య కూర్చుని ఉన్నారు. తెల్దారుపల్లిలోని తన నివాసానికి చేరుకోవడానికి కేవలం వందమీటర్ల దూరం మాత్రమే ఉండగా అంతలోనే వెనుక ఆటోలో ఆరుగురు వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని వెంబడించి ఆటోతో ఢీ కొట్టారు. దీంతో ద్విచక్ర వాహనంపై తమ్మినేని కృష్ణయ్య, కొప్పుల ముత్తేశం ఇరువురు కూడా నర్సరీ సమీపంలో ఉన్న సైడ్ కాలువలో పడిపోయారు. ఆటోలో ఉన్న ఆరుగురులో నలుగురు వ్యక్తులు వేటకొడవల్లతో అత్యంత పాశవికంగా కృష్ణయ్యపై దాడి చేసి రెండు చేతులను నరికేశారు. తలపై పలుమార్లు వేటు వేశారు. దీంతో కృష్ణయ్య అక్కడిక్కడే మృతి చెందారు. మరో రెండు నిమిషాలు గడిచి ఉంటే క్షేమంగా ఇంటికి చేరేవాడు. అంతలోనే ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురికావడం తీవ్ర సంచలనం రేకెత్తించింది.

### సీపీఎం గుండాలే హత్య చేశారు ప్రత్యక్షసాక్షి

సీపీఎం పార్టీకి చెందిన గుండాలే ఈ హత్య చేశారని తమ్మినేని కృష్ణయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఉన్న కొప్పుల ముత్తేశ్ అనే ప్రత్యక్ష సాక్షి మీడియాకు వెల్లడించారు. ఆటోలో ఆరుగురు వ్యక్తులు తమను వెంబడించి తమ వాహనాన్ని ఢీ కొట్టారని వీరిలో గజ్జి.కృష్ణస్వామి, నూకల లింగయ్య, బోడపట్ల శ్రీను అలియాస్ మెంటల్ శ్రీను, చెవిటి నాగేశ్వర్‌రావు అనే వ్యక్తులు వేట కొడవళ్ళతో కృష్ణయ్యను నరికి హత్య చేశారని తనపై కూడా దాడి చేసేందకు ప్రయత్నించగా సమీపంలో ఉన్న రాళ్ళను వారిపై విసిరానని, అప్పటికే కృష్ణయ్య మరణించి ఉండవచ్చని భావించి తిరిగి ఆటోలో పరారయ్యరని తెలిపాడు. తన కాలు ద్విచక్రవాహనంలో పడిపోవడం వల్ల తీవ్ర గాయాలైనట్టు తెలిపాడు.

### తెల్దారుపల్లిలో తీవ్ర ఉద్రిక్తత

తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురికావాడానికి తమ్మినేని కోటేశ్వర్‌రావే ప్రధాన కారణమని మృతిని బందువులు గ్రామస్తులు తీవ్ర కోపోద్రోక్తులై మృతిని నివాసానికి పక్కనే ఉక్క తమ్మినేని కోటేశ్వర్‌రావు ఇంటిపై దాడి చేశారు. కారును, ద్విచక్ర వాహనాలపై దాడికి పాల్పడి ధ్వంసం చేశారు. ఇంట్లో ఉన్న ఫర్నీచర్ విలువైన సామాగ్రిని పూలకుండీలను, కిటికీలను ధ్వంసం చేశారు. ఇంటిని పెద్దఎత్తున జనం దాడి చేసేక్రమంలో ఆ ఇంటిలో ఎవరూ లేకపోవడం విశేషం. కోటేశ్వర్‌రావు కు చెందిన ప్రొక్లేన్‌కు నిప్పు పెట్టి దగ్ధం చేశారు. విలువైన ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ హత్యలో పాల్గొన్నట్లు భావిస్తున్న వారి ఇండ్లపై కూడా దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్దఎత్తున పోలీస్ బలగాలను ఘటన స్థలానికి తరలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన పోలీస్ బలగాలను తెల్దారుపల్లి గ్రామానికి తరలించారు. గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అధికారులు చర్యలు చేపట్టారు.

### ఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్ కమిషనర్

ప్రజాదరణ కలిగిన తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురైనట్టు విషయం తెలుసుకున్న ఖమ్మం పోలీస్ కమిషనర్‌విష్ణుయస్ వారియర్ ఇతర పోలీసు అధికారులతో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యకు గల కారణాలను మృతుని బందువులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తెల్దారుపల్లి అత్యంత సమస్యాత్మాక గ్రామం కావడంతో ఈ గ్రామంలో గతంలో అనేక హత్యలు జరగడం రాజకీయ గొడవలు కలిగి ఉండటం, పాతకక్షల నేపథ్యంలో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడుతూ ఉండటం ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం జరిగిన హత్యతో గ్రామంలో మరింత అలజడి రేగి మరిన్ని ఘటనలకు దారితీసే అవకాశాలు ఉంటాయని భావించి ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామం మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఈ నెల 16 వరకూ 144 సెక్షన్‌ను విధిస్తూ గ్రామంలో పికేటింగ్ ఏర్పాటు చేశారు. గుంపులుగుంపులుగా తిరగడాన్నినిషేదిస్తూ గ్రామంలో మైక్ ద్వారా నిర్వహించారు. తమ్మినేని కృష్ణయ్య హత్యకు పాల్పడినట్లు భావిస్తున్న ఏడుగురు వ్యక్తులపై ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తెల్దారుపల్లి ఘటనపై కేటీఆర్ ఆరా

టీఆర్ఎస్ నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రధాన అనచరుడు తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురికావడంతో ఈ హత్యకు గల కారణాలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నుండి వివరాలను సేకరించారు. సీపీఎం పార్టీ హత్య రాజకీయాలకు పాల్పడుతుందని గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక రాజకీయ లబ్ది పొందేందుకు తమ్మినేని కృష్ణయ్యను హత్య చేసి ఉండవచ్చని మాజీ మంత్రి కేటీఆర్‌కు వివరించారు. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించగా అక్కడ పోస్టుమార్టం ముగించుకుని తిరిగి ఇంటికి వచ్చే వరకూ తుమ్మల నాగేశ్వర్‌రావు ఆ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ వచ్చారు. మృతిని బంధువులను ఓదార్చారు. వారికి ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా మంగళవారం ఉదయం కృష్ణయ్య అంత్యక్రియలు జరుగనున్నాయి.



# అభివృద్ధిలో మనమే అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అంతకుముందు ఓపెన్‌టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... జిల్లా ప్రధాన ఆస్పత్రికిలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా 57 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి రోగులకు ఫలితాలను అందిస్తున్నామని, అదే విధంగా వివిధ వ్యాధి నిర్ధారణకు గాను సుమారు రూ.2 కోట్ల 15 లోలతో సీటీ స్కాన్‌ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో నూతనంగా తల్లిపాలు అందని పిల్లల కోసం తల్లిపాల నిధిని మే 2వ తేదీన ప్రారంభించి ఇప్పటి వరకు 1661 మంది తల్లుల దగ్గర 1,02,116 ఎంఎల్ పాలను సేకరించి 28,877 ఎంఎల్ తల్లిపాలను శిశువులకు ఉపయోగించామన్నారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీన ఖమ్మం ప్రధాన ఆస్పత్రిలో కార్పోరేట్ ఆస్పత్రి తరహా హృదయ సంబంధ పరీక్షలు, చికిత్సలు అందించేందుకు క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటు చేసి గౌరవ వైద్య ఆరోగ్యశాఖా మంత్రిచే ప్రారంభించుకున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టామని అన్నారు. 2568 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చారని, విద్యారంగం అభివృద్ధికి మన ఊరు - మనబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇరిగేషన్ ద్వారా జిల్లాలో 5,07,398 ఎకరాల భూ విస్తీర్ణంలో సాగుకు సమాయత్తమయ్యారని, జిల్లాలో సీతారామా ప్రాజెక్టు ద్వారా 1.33 లక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించడం, అదే విధంగా బారీ, మధ్య తరహా, చిన్న తరహా నీటి వనరుల కింద స్థిరీకరించబడి వాటిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు 2.82 లక్షల ఎకరాలకు సప్లిమెంట్ చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లాలో 2,15,772 మంది రైతులకు రూ.356.27 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుబీమా ద్వారా గత ఏడాది రూ.38.60 కోట్లను 772 మంది నామినీలకు అందించడం జరిగిందన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరాయంగా విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. నాయీబ్రాహ్మణులు, ధోబీఘాట్‌లకు, లాండ్రీస్‌కు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం కింద 5454 ధరఖాస్తులకు విద్యుత్ సరఫరా ఇచ్చామన్నారు. హరితహారం కింద జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో 38 లక్షలు మొక్కలు ఇప్పటికే నాటామన్నారు. ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ సురక్షిత తాగునీరు అందించే బృహత్ కార్యక్రమం జరుగుతోందని, జిల్లాలో పాలేరు, వైరా జలాశాయాల నుంచి గోదావరి నుంచి 969 గ్రామాలకు శుద్ధి చేయబడిన నీటి సరఫరా జరుగుతుందన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మీ పథకాల ద్వారా రూ.114.27 కోట్లు అందించామన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.82.19 కోట్లతో రూ.48.03 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ఆసరా పింఛన్లలో భాగంగా జిల్లాలో మే నెలకు 1,49,002 మందికి గాను రూ.32.45 కోట్లు చెల్లించామన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో అందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 4952 మందికి ఇళ్లు ఇచ్చామన్నారు. జిల్లా రవాణాశాఖ రూ.98.86 కోట్ల లక్ష్యాన్ని సాధించిందని, ఇప్పటికే 59 వివిధ రకాల సేవలను రవాణాశాఖ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ తాతా మధు, పుర ప్రముఖులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు

ప్రభాతవార్త, స్తంభాద్రి

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో జాతీయ జెండాలతో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మెడబోయిన కార్తీక్, ఉపాధ్యక్షులు యాసంనేని అజయ్ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండ్ల పవన్ కళ్యాణ్, కార్యకర్తలు షేక్ మాలిక్, గోపికృష్ణ, రమణ కుమార్, వరుణ్ కుమార్, వెంకటేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాల నడుమ వేడుకలు

జనగామ, ఆగస్టు15, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 76వ స్వాతంత్ర స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో జరిగిన వేడుకలు నామమాత్రంగా జరిగాయి. మినీస్టేడియంలో సౌకర్యాల లేమితో చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారడంతో అధికారులు అతిథులు విద్యార్థులు బురదలో నిలబడి జాతీయగీతాన్ని ఆలపించారు. అలాగే వివిధ సంస్కృత కార్యక్రమాలను చేయడానికి వచ్చిన విద్యార్థులు సైతం వర్షంలోనే కార్యక్రమాలు చేపట్టారు. దీంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని వాపోయారు.

# మద్యం మత్తులో యువకుని వీరంగం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఒకవైపు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుండగా, మత్తు పదార్థాలకు బానిసలైన యువకులు మత్తులు చిల్లర వేశాలు వేస్తున్నారు. ఈ సంఘటన ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఓ యువకుడు పీకల వరకు తప్పతాగి రోడ్డుపై పొర్లుతూ బస్టాండ్ నుంచి బయటకు వెళ్లే బస్సు కిందకు దూరుతూ నానా హంగామా చేశాడు. మద్యం మత్తులో యువకుడు చేస్తున్న వీరంగాన్ని రహదారి వెంట వెళ్లే వారు విచిత్రంగా చూశారు. ఆ యువకుని కుటుంబీకులు వచ్చి బతిమిలాడినా ససేమిరా అంటూ బస్సు చక్రాల కిందకు దూసుకు పోతూ నానా హంగామా చేశాడు. రోడ్డుపై షర్టు ఇప్పుకొని అడ్డంగా పడుకొని రహదారి రాకపోకలకు ఆటంకం కలిగించాడు. మత్తు పదార్థాలకు అలవాటైన యువకులు ఇల్లెందు పట్టణంలో ఇలాంటి సంఘటనలు చేస్తుండటంతో పలువురు ఇబ్బందులకు గురౌతున్నారు. పోలీసులు కాస్త దృష్టి సారిస్తే సరి..

# తెరాస సీనియర్ నాయకులు వీరంరాజు హఠాన్మరణం





*తల్లాడ, ఆగష్టు 15, ప్రభాతవార్త*
తల్లాడ మండలం తెరాస సీనియర్న ాయకులు, ప్రముఖ హోటల్ వ్యాపారి సరికొండ వీరంరాజు( 65) సోమవారం ఉదయం హఠాన్మరణం చెందారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో మట్టమ్మ హోటల్‌ద్వారా ప్రజలలో గుర్తింపు పొందిన వీరంరాజు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సన్నిహితంగా ఉండేవారు ఆయన సతీమణి రమణమ్మ గతంలో ఎంపిటిసిగా పనిచేయగా గత మండల పరిషత్‌ఎన్నికల్లో తన కోడలు లక్ష్మీపద్మావతి ఎంపిపిగా చేయడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించారు ప్రజలతో కలుపుగోలుగా ఉండే వీరంరాజు మరణ వార్తను ప్రజలు జీర్ణించుకోలే కపోతున్నారు. వీరంరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరంరాజు కుటుంబసభ్యులను పలువురు పరామర్శించారు.

**తుమ్మల దిగ్భాంత్రి**
సరికొండ వీరంరాజు మరణవార్త తెలియగానే మాజీ మంత్రి తుమ్మల దిగ్భాంత్రి వ్యక్తం చేసారు విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుటుంబసభ్యులు అప్పలరాజు, సరికొండ లక్ష్మీపద్మావతిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, తెరాస జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, వై నరసింహారావు, ఎంపిపి దొడ్డా శ్రీను, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, ప్రముఖ పిల్లల వైద్యుడు కె.వి.కృష్ణారావు ఉన్నారు.

# ఉత్తమ ఆర్డీఓగా సూర్యనారాయణ




*కల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*
ఉత్తమ ఆర్డీఓగా కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు గత రెండు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలోని 6 మండలాలకు ఎలాంటి ఇబ్బందులు, భూ సమస్యలు, వివాదాలు లేకుండా పరిష్కరించడం పట్ల డివిజన్ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

**ఉత్తమ ఉద్యోగిగా లూర్దు...**
కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో డిఐగా లూర్దు గత 3 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం, ఉత్తమ సేవలు, సర్వే, సమస్యలు పరిష్కరించడం తదితన సేవలకు గాను మంత్రి పువ్వాడ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# కృష్ణయ్యను చంపిన వారు ఎవరైనా సహించబోము

## - మాజీ మంత్రి తుమ్మల వార్నింగ్

*ఖమ్మం, ఆగస్టు 15 ప్రభాతవార్త*
టీఆర్ఎస్ పార్టీ నేత కృష్ణయ్యను చంపిన వారు ఎవరైనా సంహించబోమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వార్నింగ్ ఇచ్చారు. ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో హత్యకు గురైన తమ్మినేని కృష్ణయ్య మృతదేహానికి మాజీ మంత్రి నివాళులర్పించారు. కాలం చెల్లిన కొంతమంది అరాచకాలు ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి సంఘటనలతో అభివృద్ధి ఆగిపోతుంది, వ్యక్తిగత ఎదుగుదల చూడలేక ఇలాంటి పిరికి చర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణానికి అభిమానులు సహకరించాలని మాజీ మంత్రి కోరారు. కాగా టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య హత్యపై ఆయన అనుచరులు భగ్గుమన్నారు. తెల్దార్‌పల్లిలో సీపీఎం దిమ్మెలు ధ్వంసం చేశారు. తెల్దార్‌పల్లిలో 144 సెక్షన్‌ను పోలీసులు విధించారు. అటు ఘటనా స్థలాన్ని సీపీ విష్ణు వారియర్ పరిశీలించారు. ఈ హత్య కేసుపై వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## తమ్మినేని హత్యను, సీపీఎం నాయకుల ఇండ్లపై జరిగిన దాడులను తీవ్రంగాఖండిస్తున్నాం

## - నున్నా నాగేశ్వరరావు

*ఖమ్మం, ప్రభాతవార్త*
సోమవారం ఉదయం తెల్దారుపల్లిలో టీఆర్ఎస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్యను కొందరు హత్య చేయడాన్ని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనను సాకుగా తీసుకొని దీంతో సంబంధం లేని మా పార్టీ నాయకుడు తమ్మినేని కోటేశ్వరరావుతో సహా మరికొందరు పార్టీ సభ్యులు, సానుభూతిపరుల ఇండ్లపై దాడులు చేసి విధ్వంసం సృష్టించి మహిళలను, వృద్ధులను భయభ్రాంతులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. లక్షలాది రూపాయల ఆస్తులు ధ్వంసం చేయడమే కాదు, కొందరు లూటీలకు కూడా పాల్పడ్డారని అన్నారు. 3 గంటలపాటు అరాచక మూకలు పోలీసుల ముందే స్వైర విహారం చేసినా అదుపు చేయకోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ విధ్వంసానికి కారకులైన ఆచారక శక్తులపై చర్యలు తీసుకొని గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా అధికారులను కోరారు.

## నేరాలు-దారుణాలు



# అనంతరామిరెడ్డి మృతికి ఘన నివాళి



*ఎర్రుపాలెం,ఆగస్టు 15, ప్రభాతవార్త :*
మీనవోలు గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డి తండ్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదులు కుడుముల అనంత వెంకట్రామిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్య కారణాల వల్ల సోమవారం 10గంటల సమయంలో మరణించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్వాతంత్ర్య సమరయోధులు వారి యొక్క మరణవార్త తెలుసుకొని హటాహుటిగా వారి గృహానికి వెళ్ళి అనంతరామిరెడ్డి పార్దివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తూ వారికుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరుతూ ఘనంగా నివాళులర్పించిన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అద్యక్షులు వంబి సాంబశివరావు,వైస్ ఎంపీపీసోరనేని రామకోటేశ్వరరావు, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, ఎంపీటీసీ ఎస్ కిషోర్‌బాబు, సకినవీడు మాజీ సర్పంచ్ కామిశెట్టి పవన్‌కుమార్, మధిర వ్యవసాయ ఎఎంసీ డైరెక్టర్ పోట్ట పింజర చిట్టిబాబు, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు ఇనపనూరి భాస్కర్, పులి నాగయ్య, తోటపల్లి బాలరాజు, సగ్గుర్తి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు శాఖ ఏడీఈకి అవార్డు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



ఇల్లెందు టీఎస్ఎన్‌పిడీసీఎల్‌లో పనిచేసే ఏడీఈ ఎ.కోటేశ్వర రావుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎస్పీ చేతుల మీదుగా అవార్డును సోమవారం అందుకున్నారు. కోటేశ్వరరావు అవార్డు అందుకోవడం పట్ల ఇల్లెందు పట్టణ, గ్రామీణ విద్యుత్తు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఇంజనీరుగా పొన్నం మౌనిక



*కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*
ముచ్చర్ల గ్రామానికి చెందిన పొన్నం మౌనిక ఉత్తమ ఇంజనీర్ అవార్డును పొందారు.సోమవారం ఖమ్మం సర్కిల్ ఇరిగేషన్ ఆఫీస్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మౌనికకు బెస్ట్ అవార్డును ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ అధికారుల బృందం ప్రధానం చేసి అభినందించారు. అతి చిన్న వయస్సులో 21ఏళ్ళకే ఇరిగేషన్ ఏఈగా ఉద్యోగం పొంది 4ఏళ్ళ కాల వ్యవధిలోనే బెస్ట్ ఇంజనీరింగ్ అధికారిగా ఎంపికై అవార్డును పొందడం పట్ల ముచ్చర్ల గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేసిన చీఫ్ ఇంజనీర్,ఇంజనీరింగ్ అధికారుల బృందానికి,జిల్లా అధికార యంత్రాంగానికి మౌనిక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మరింతగా కృషి చేసి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలుస్తామని మౌనిక స్పష్టం చేశారు.




## ఉత్తమ పనితీరుకు ప్రశంసాపత్రాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండలంలోని ఉత్తమ పనితీరు కనపరిచిన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగ స్తులకు ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎస్పీ వినీత్, ఉన్నతాధికారుల చేతులమీదుగా సోమవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి బాలాజీనాయక్, ఫార్మాసిస్టు ఏ.మరియమ్మ, ఏఎన్ఎం టి.లక్ష్మి, లైన్‌మెన్ సాగర్, కార్యదర్శులు రాజేశ్వరి, శోభారాణి, వరప్రసాదరెడ్డి, ప్రగళ్ళపల్లి సర్పంచ్ జుంజురి లక్ష్మి, గోదావరి సమయంలో ప్రజలను రక్షించిన మత్స్యాకారులు యంబడి అర్జున్, కుమారస్వామి, తదితరులు ఈ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రభుత్వంచే ప్రశంసాపత్రాలు అందుకున్న మండల అధికారులను, ఉద్యోగస్తులను, ప్రజాప్రతినిధులను పలు రాజకీయ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.



# వరద ముంపు ప్రాంతాల్లో నేడు,రేపు సీఎల్పీ బృందం పర్యటన

**-ప్రాజెక్టులను సందర్శించనున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల బృందం**

**-సీఎల్పీ నేత భట్టి ఆధ్వర్యంలో భద్రాచలం, ములుగులో నేడు పర్యటన**

*భద్రాచలం ప్రభాతవార్త :*

గోదావరి ఉగ్రరూపం దాల్చిడంతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ, నిస్పృహతో కాలం గడుపుతున్న వరద బాధితులకు మేమున్నామనే ధైర్యం కల్పిస్తూ వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మంగళ,బుధవారాలు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పర్యటించనున్నట్లు సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య తెలియజేశారు. గోదావరి పరివాహక ప్రాంతం ముంపునకు గురి కావడంతో పంట, ప్రాణ, పశు, ఆస్తి, నష్టంజరిగి ప్రజలు పడుతన్న ఇబ్బందులను నేరుగా తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభత్వాల దృష్టికి తీసుకు వెళ్లడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేల బృందం మంగళ, బధవారాల్లో క్షేత్రస్థాయి సందర్శనకు బయలుదేరనుంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో




కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పోదెం వీరయ్య, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క, తూర్పు జయప్రకాశ్ రెడ్డి(జగ్గారెడ్డి), ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, కిసాన్ సెల్ జాతీయ, రాష్ట్ర నాయకులు రెండు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, బెల్లంపల్లి, మంచిర్యాల, కొమురం భీం, జగిత్యాల జిల్లాలో పర్యట్చిఇ ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుంటారు. మంగళవారం రోజున ఉదయం 8 గంటలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముంపు ప్రాంతాలు పరిశీలనకు బయలుదేరుతారు. గోదావరి వరదతో ముంపునకు గురైన భద్రాచలంలోని విస్టా కాంప్లెక్స్ ప్రాంతంలోని వీధి వ్యాపారులు, దుకాణదారులను పరమార్శిస్తారు. దిగువ కట్ట తూము గోడలు పరిశీలించి వరద ముంపు శాశ్వత సమస్య పరిష్కారంకై అక్కడి ప్రజలతో చర్చిస్తారు. కరకట్టపై గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించి నీట మునిగిన ఘట్‌లను పరిశీలిస్తారు. భద్రాచలం పట్టణం, సుభాష్‌నగర్ కాలనీలో వరదతో మునిగిన ఇళ్లను సందర్శించి వరద బాధిత ప్రజలను ఓదార్చుతారు. దుమ్ముగూడెం మండలం సున్నం బట్టి గ్రామంలో ముంపునకు గురైన గ్రామన్ని, సీతమ్మ సాగర్ సాగునీటి ప్రజెక్టు కట్టను పరిశీల్చిఇ అక్కడి ప్రజలతో మాట్లాడతారు. బూర్గంపహాడ్ మండలం, సారపాక పట్టణంలోని సుందరయ్య నగర్ వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శిస్తారు. అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి గ్రామం, సీతమ్మ సాగర్ నీటిపారుదల ప్రజెక్టు కోసం నిర్మించిన కట్టను సందర్శించి ఆ ప్రాంతంలో వరద ప్రభావంతో జరిగిన నష్టాన్ని తెలుసుకుంటారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం గోదావరి బ్రిడ్జి వద్ద మునిగిపోయిన ఘాట్లను పరిశీలిస్తారు. ఆ తర్వాత మేడారం మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రాత్రిరి చేరుకుంటారు. 17న ఉదయం కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శిస్తారు ఆ తర్వాత చెన్నూరు మంచిర్యాల, మంథని నియోజకవర్గంలో పర్యటిస్తారు. అదేవిధంగా కొమరం భీం, కడెం ప్రాజెక్టుల సందర్శన ఉంటుంది.

**-భద్రాచలంకు బయలుదేరిన భట్టి**

గోదావరి వరద ముంపు ప్రాంతాలు, మునిగిపోయిన కాలేశ్వరం ప్రాజెక్టులను పరిశీలించడానికి రెండు రోజుల పర్యటనకు ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గారావు, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, రాందాస్ నాయక్, బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ బ్లాకన అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి . భారీ కాన్వాయ్ బయలుదేరారు. సుజాతనగర్ గ్రామంలో రవి హైబ్రిడ్ సెంటర్ వద్ద భట్టి విక్రమార్కుకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రి విఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి -బిజేపీ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో ఎంఆర్‌వో కార్యాలయం ముందు 22 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న విఆర్ఏలకు బిజేపీ బూర్గంపహాడ్ మండల కమిటీ సోమవారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా గతంలో చేసిన వాగ్దానాలు నెరవేర్చాలని తెలియజేస్తూ వారి న్యాయమైన కోరికలు తీర్చాలని, వారికి పే స్కేల్ జీవో విడుదల చేయాలని, 55 సంవత్సరాలు సర్వీసు పూర్తయిన వారికి వారి ఇంట్లో ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అద్యక్షులు చుక్కపల్లి బాలాజీ, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దార్ అవార్డు అందుకున్న భగవాన్ రెడ్డి,శ్రీనివాస్‌యాదవ్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021 -2022 సంవత్సరంలో ఉద్యోగ నిర్వహణలో భాధ్యతాయుతంగాను, కర్తవ్య నిర్వహణలో చేసిన అవిరళ కృషిని గుర్తించి పంద్రాగష్టు వజ్రోత్సవ వేడుకల రోజున జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎస్పీ వినీత్ చేతులమీదుగా బూర్గంపహాడ్ తహిసిల్దార్ భగవాన్‌రెడ్డికి, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌లు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మండలాలలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తహసిల్దార్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## అంతర్జాతీయ టార్గెట్‌బాల్ సాధించిన ఆదివాసీ విద్యార్థులకు సన్మానం

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలంలో సోమవారం చర్ల జూనియర్ కళాశాలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అంతర్యాతీయ టార్గెట్ బాల్ గోల్డ్‌మెడల్ సాధించిన ఆదివాసీ విద్యార్థులకు వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటూ పేదరికంతో చదువుకుంటూ ఉన్నతమైన గోల్డ్‌మెడల్ సాధించినందుకు యావత్ ఆదివాసీ సమాజం హర్షం వ్యక్తం



చేస్తుందని అన్నారు. ప్రభుత్వాలు కూడా ఏజెన్సీ ప్రాంతంలో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వానికి ప్రత్యేకత తీసుకురావాలంటే ఐటిడిఏ పూర్తిగా సహకారాలు అందించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ది.మురళీమోహన్, ఒడల అధ్యక్షులు కాక రాంబాబు, జీటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి కృష్ణ, పొడియం నాగేశ్వరరావు, పాయం రమణయ్య, బీరబోయిన శంకర్, పూనెం శోభన్‌బాబు, చీరబోయిన మోహన్, బెండబోయిన శేషరిగి, కల్లూరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలు వీరే

*చర్ల ప్రభాతవార్త :*

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వారికి ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రం అందజేస్తుంది. ఈ ఏడాది చర్ల మండలం నుండి పలువురు అధికారులు అవార్డు అందుకున్నారు. వీరిలో వరదల సమయంలో అత్యంత పకడ్బందీగా పనిచేసి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా సక్రమంగా విధులు నిర్వహించిన తహసీల్దారు భరణిబాబు చర్ల మేజర్ మండల ఎంపివో రామకృష్ణ పంచాయతీ ఇవో కృష్ణ సొసైటి సిఈవో జిలానీ సత్యనారాయణ పురం వైద్యాధికారిని డాక్టర్ మౌరిక మండల ఇంచార్జి పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ సత్యనారాయణ పురం వెటర్నరీ అసిస్టెంట్ సురేష్ లింగాపురం తేగడ కుదునూరు



సెక్రటరీలు అశోక్, తఫీక్, దివ్యలు అవార్డు





అందుకున్న వారిలో ఉన్నారు. వీరిని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదీప్ అభినందించారు.



# డివిజన్‌లో రెపరెపలాడిన త్రివర్ణపతాకం



**మధిర,ఆగస్టు15 ప్రభాతవార్త**

75వ వజ్రోత్సవత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను మధిర డివిజన్ పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అధికార యంత్రాం ం స్వాతంత్ర్యవేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పతాకావిష్కర కార్యక్రమాలతో వేడుకగా జరుపుకున్నారు. ప్రభుత్వ,ప్రయివేటు విద్యాసంస్థలతో పాటు వర్తకవ్యాపారవర్గాల సంఘాల కార్యాలయాలలో పతాకావిష్కరణలు చేసారు. శాసనసభ్యుడు సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క తన క్యాంపుకార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, మండల అధికారులతో సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలత, తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ రాంబాబు, జూనియర్‌సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి డి.ధీరజ్‌కుమార్, మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సిఐ ఓ.మురళి, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెండెంలలిత, విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఎడిఇ సిహెచ్.సుధాకర్‌రావు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆత్మచైర్మన్ రంగిశెట్టికోటేశ్వరరావు, ఎఎంసిలో చైర్మన్ చిత్తారునాగేశ్వరరావు, ప్రభుత్వ సివిల్ ఆసుప త్రిలో ఇంఛార్జ్ డా.కనకపూడి అనిల్‌కుమార్, సబ్‌జైల్‌లో డిప్యూటిజైలర్ ప్రభాకర్‌రెడ్డి, మాటూరుపేటపిహెచ్‌సిలో వైద్యాధికారి డా.వెంకటేష్, దెందుకూరు పిహెచ్‌సిలో డా.శశిధర్, ఎక్సైజ్‌సర్కిల్ కార్యాలయంలో సిఐ నాగేశ్వరరావు, మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ.సోమన తీష్‌కుమార్, రూరల్ పిఎస్‌లో నరేష్, సుశీల కళాశాలల్లో కరస్పాండెంట్ కరివేదవెంకటేశ్వరరావు, భరత్, ఎస్‌విఆర్, జూనియర్, డిగ్రి, బిఇడి కళాశాలలో ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, శ్రీనిధి కళాశాలల్లో డైరెక్టర్‌లు అంజన్‌బాబు,నెహ్రూ, టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాధం, అధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సూరంశెట్టికిశోర్, తెరాస కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావూరి శ్రీను, పతాకావిష్కరణలు చేసారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ వద్ద జరిగిన కార్య క్రమంలో మధిరసిఐ మురళి,సిపిఐజిల్లా నాయకుడు బెజవాడరవిబాబు, మిలీనియం టాలెంట్‌హైస్కూల్‌లో కొలగానిశ్రీనివాసరావు పతాకావిష్కరణలు చేసారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలలో ఆయా పంచాయితీల సర్పంచ్‌లు జాతీయ పతాకావిష్కరణలు చేసారు.




## విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

**మధిర,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

భారత స్వాతంత్ర్య వజ్రోతనసవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం సీపీఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థి గ్లోబల్ ఫౌండేషన్ (విజీఎఫ్) చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సీపీఎస్) నందు చదువుకుంటు నన పేద, ప్రతిభ కలిగిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రభ/దయాళ్ చేతుల మీదుగా స్కూల్ కిట్స్ (బ్యాగు, నోట్ పుస్తకాలు, పెన్నులు) మొదలగున్నవి పంపిణీ చేశారు. ప్రభుదయాళ్ మాట్లాడుతూ....విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. చదువుతో పాటు మంచి నడవడిక అలవర్చుకోవడం ద్వారా సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి గ్లోఅబల్ ఫౌండేషన్ చారిట్రబుల్ ట్రస్ట్ వాలంటీర్లు కె రామారావు, వి చంద్రశేఖర్, ఏ రవి, ఉపాధ్యాయులు జాపర్,అరుణ కుమారి, డేవిడ్ రాజు, శంకర్, సుజాత,కళ్యాణిబిక్కంలు పాల్గొన్నారు.

## వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**చింతకాని,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు వాడవాడలా మువెన్నెల జెండా రెపరెపలాడింది. భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన మహానీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో తొలుత పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పొదిల వెంకన్న, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోపూరు పూర్ణయ్య, తహశీల్దార్ కార్యాలయంలో మాలోత్ మంగీలాల్,చింతకాని సొసైటీకార్యాలయంలో చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా॥ దేవిశ్రీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలను అందించిన పోలీస్ కానిస్టేబుల్‌కు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరు శ్రీనివాసరావు, ఈవోఆర్డీ మల్లెల రవీంద్రనాద్, ఐకెపిఏపీఎం తిరుమలరావు,ఆయాశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులు



**ఎర్రుపాలెం,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ హోదాల్లో పనిచేసిన ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులకు అవారునడ పంపిణీ చేసిన రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్భంగాఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిరెడ్డి నాగేశ్వరరెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు బహుమతి ప్రధానం మంత్రి వరునయలు పువ్వాడ అజయ్‌కుమార్ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డిని శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. తమ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నాగేశ్వరరెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కినందుకు గ్రామ సర్పంచ్ ఎం లక్ష్మి,స్దానిక ఎంపీటీసీ శీలం జయలక్ష్మి, వెంకట్రామిరెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## పులి సంచారం వందంతులే : ఎఫ్ఆర్‌వో



**మధిర,ఆగస్టు15ప్రభాతవార్త**

సోమవారం మండల పరిధిలోని చిలుకూరు ఆంద్రప్రదేశ్ సరిహద్దులోని అన్నారం గ్రామాల పరిసరాల్లో పులి సంచరించిందంటూ ప్రచారం సాగింది. ఈవిషయం సోషల్‌మీడియాలో వైరల్‌కావడంతో స్పందించిన మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మితో పాటు ఇతర అధికారులు,సిబ్బంది ఆప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. ఈప్రాంతంలో కనిపించిన అడుగులజాడలను గుర్తించిన ఆమె ఇవి హైనా అనే జంతువుకు చెందినవిగా అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు. పులులు సంచరించే పరిస్థితులు ఈప్రాంతంలో లేవని, ప్రజలు భయాందోళలను చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.

## చైర్‌పర్సన్‌కు మంత్రి ప్రశంస



**మధిర,ఆగస్టు15ప్రభాతవార్త**

మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధిగా ప్రతిభావంతమైన పాలనాసేవలను ప్రదర్శించినందుకు చైర్‌పర్సన్ మొండితోకలతను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశంసాపత్రంతో అభినందించారు. ఖమ్మం పోలీస్‌పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఈపురస్కారం అందచేసారు. జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలలో మధిర అభివృద్ధికార్యక్రమాలు, స్వచ్ఛతా చర్యల్లో ఇటీవలికాలంలో మెరుగైన ఫలితాలను సాధిస్తున్నదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్,ఎమ్మెల్సీ తాతామధు, డిసిసిబిఛైర్మన్ కూరాకులనాగభూషణం, కుడా ఛైర్మన్ తదితరులున్నారు.

## "శెట్టి మనోహర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం"

**చింతకాని,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

పంద్రాగస్టు సందర్బంగారామకృష్ణాపురంహైస్కూల్‌లో జరిగినటువంటి వజ్రోత్సవ వేడుకల్లో భాగంగాప్రతితరగతిలో ప్రతిభకనబరిచినవిద్యారినదని విద్యార్థులకు శెట్టి మనోహర్ ఫౌండేషన్ వారు మెమెంటోలు,క్యాస్ ప్రైజ్ ద్వారా విద్యార్థకలు ప్రోత్సాహం ఇవ్వటం అభినందనీయమని గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు అన్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మనోహర్ కుమారులు శెట్టి శ్రీకాంత్, శెట్టి సతీష్‌లు విద్యా ర్థులను ఆర్థికంగా, హార్దికంగా ప్రోత్సహించటం ఎంతో అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుటుంబరావు,వైస్ సర్పంచ్ నిర్మల, గ్రామపెద్దలు శెట్టి సురేష్, అంజయ్య,ఉపాధ్యాయులు కె కృష్ణ, రమేష్, కృష్ణారావు, కిరణ్మయి, కర్ణగోపాల్, నాగేందర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం



**చింతకాని,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని కుటుంబాన్ని సైతం వదిలేసి జైలు జీవితాన్ని గడిపిన స్వాతంత్ర్య సమరయోధులకు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఘనంగాసత్కరించారు. స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారిపై అలుపెరగని రీతిలో పోరాటం చేసిన మహానీయుల సమరయోధులని వారి త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గుర్రం సత్యవతి, గుర్రం ఆదెమ్మ, పాపినేని కనకమ్మ, జమ్ముల రంగారెడ్డి,కోన లింగయ్యలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌మంగీలాల్, ఎంపీపీకోపూరి పూర్ణయ్య,ఆయా శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

**చింతకాని, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కళ్యాణలక్ష్మి చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. మండలంలో ఉన్న 43మంది లబ్దిదారులకు రూ. 43లక్షల 4వేలు విలువ గల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ మంగీలాల్,జడ్పీటీసీ సభ్యులు పర్సగాని తిరుపతికిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, టీఆర్ఎస్ మండల అద్యక్షులు పెంట్యాల పుల్లయ్య,మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలార్ మనోహర్, నాయకులు మంకిన రమేష్, గురజాల హన్మంతరావు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు దక్కిన అరుదైన గౌరవం



**చింతకాని,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

నిరంతరం ప్రభుత్వకార్యక్రమాలను అమలు చేయటంలో అదే తరహాలో ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందేలా ఉత్తమ సేవలను అందించిన ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్యకు ఉత్తమ సేవ అవార్డులు అందుకున్నారు. ఎంపీడీవో,ఏవోకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశంసపత్రాలు అందించారు. ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్న ఎంపీడీవో ,ఏవోలను పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*సింగరేణి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*



టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో రామవరంలోని ఆ సంఘం కార్యాలయంలో నాయకులు జెండా పండుగలతో పాల్గొన్నారు. ఎండీ రజాక్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఏరియా వర్క్‌షాప్ ఇంచార్జి మెచ్‌వోడీ శంకర్, డీవైఎస్ఈ రవీందర్, ఉమార్, నారాయణ, రుక్మిణి, కనకరాజు, దాబా నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

*చండ్రుగొండ, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*



మండలంలో సోమవారం పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ముందుగా ఎస్సై విజయలక్ష్మీ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగువేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి, రైతువేదికలో జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, సీడీపీవో నిర్మలజ్యోతి, డాక్టర్ వెంకట్‌ప్రకాష్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆనంద్‌కుమార్‌లు జాతీయ జెండాలు ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

## పేదరికం చదువుకు అడ్డుకాదు

### - మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యార్థి

*చండ్రుగొండ, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*



వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పంద్రాగస్టు వేడుకలు సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని గానుగపాడు గ్రామానికి చెందిన నిరుపేదలైన ఉబ్బనపల్లి వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ కుటుంబంలో మూడో సంతానంగా జన్మించిన నరేష్ గానుగపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుకొని ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ గురుకులంలో చేరాడు. ఉద్యోగం కోసం మొదటగా టీఎస్ఎస్‌పీలో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం చేస్తూనే సివిల్ ఎగ్జామ్ రాసి దానిలో కూడా ఉద్యోగం సాధించాడు. అది చేస్తూనే మరో ఉద్యోగం పోస్టుకు సిద్ధమై అందులో కూడా పాసై ఏఎస్‌ఐగా ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. నరేష్ సోమవారం తాను చదువుకున్న పాఠశాలకు రావడంతో గ్రామస్తులు అందరూ కలిసి ఆయనను సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు.

## జూలూరుపాడులో త్రివర్ణ పతాక రెపరెపలు

*జూలూరుపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*




75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ లూథర్ విల్సన్, సర్కిల్ కార్యాలయంలో సీఐ వసంత కుమార్, బస్టాండ్ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పెండ్యాల విజయభాస్కర్, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తిప్పర్తి శివ జాతీయ పతాకాలు ఎగురవేశారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

*ములకలపల్లి, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*



మండలంలోని చాపరాలపల్లి ఉమ్మడి పంచాయతీలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చాపరాలపల్లి, కుమ్మరిపాడు, గుట్టగూడెం, మామిళ్లగూడెం పాఠశాలలో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో కోనేరు శేషగిరిరావు, కోనేరు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పేటేటి నరసింహారావు, సర్పంచ్ సవలం సుజాత, గుట్టగూడెం సర్పంచ్, ఎంపీటీసీ కొర్రి భద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాకర్ల పంచాయతీ కార్యదర్శికి సేవా పురస్కారం

*జూలూరుపాడు, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*

మండలంలోని కాకర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నానిబాబు ఉత్తమ కార్యదర్శిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన ప్రధాన వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.



## ఉత్తమ అవార్డులు అందుకున్న మండల అధికారులు

*సుజాతనగర్, ఆగస్టు 15 - ప్రభాతవార్త:*



స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా సుజాతనగర్ తహసీల్దార్ సునీల్‌రెడ్డి, సుజాతనగర్ పంచాయతీ కార్యదర్శి నరేందర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ భీముడులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.



## ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న దినేష్‌కుమార్‌రాజు

*కొత్తగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021 -2022 సంవత్సరంలో ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగాను, కర్తవ్య నిర్వహణలో చేసిన అవిరళ కృషిని గుర్తించి పంద్రాగష్టు వజ్రోత్సవ వేడుకల రోజున జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎస్పీ వినీత్ చేతులమీదుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ సీసీగా పనిచేస్తున్న పి.దినేష్‌కుమార్‌రాజు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## యోధుల చరిత్రను ఏమార్చడం సబబు కాదు

### త్యాగమూర్తుల ఆకాంక్షను నెరవేర్చాలి

### టియుడబ్ల్యూజె ఐజెయు నాయకులు రామ్ నారాయణ

*ప్రభాతవార్త, ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం*



దేశ స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేనివారు దేశంకోసం ప్రాణాలు ఇచ్చిన యోధుల చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నాలు సరైనవి కావని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రామ్‌నారాయణ అన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేల త్యాగమూర్తుల ఆకాంక్షను నెరవేర్చేందుకు జర్నలిస్టులుగా ఉన్న మనం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు జాతి నిర్మాణంవైపు కాకుండా విచ్ఛిన్నం వైపు పయనిస్తున్నాయని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో లేని బిజెపి పోరాటంలో సర్వం త్యాగం చేసి ప్రాణాలను కూడా త్యాగం చేసిన కొందరు యోధుల చరిత్రను బయటకు రాకుండా చేస్తున్న పద్ధతి దుర్మార్గమని ఆయన అన్నారు. సమైక్య భారత నిర్మాణానికి మహనీయులు పడిన శ్రమ వృధా కాకూడదని బిజెపితో సహా ఏ ఇతర పార్టీలైనా సామాజిక అసమానతలను ఏర్పరిచే విధంగా ప్రవర్తిస్తే వాటిపట్ల ప్రజలను జాగృతం చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులుగా మనపై ఉందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాజేటి వేణుగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయనతో పాటు టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్‌లు ప్రసంగిస్తూ అంతరాలు లేని అసమానతలు లేని అఖండ భారత జాతి నిర్మాణానికి అందరం పునరంకితం కావాలన్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి కనకం సైదులు, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్, జిల్లా ఉపాధ్యక్షులు మోహియుద్దీన్, నాయకులు యోగినాటి మాధవరావు, శివానంద, స్వామినేని మురారి, సంఘం నగర ప్రధాన కార్యదర్శి ఉషోదయం శ్రీనివాస్, జనార్ధనాచారి, ఏలూరి వేణుగోపాల్, రాంబాబు, వివిధ పత్రికల్లో, ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జెండా పండుగ

చుంచుపల్లి, ఆగష్టు 15 - ప్రభాతవార్త: మండలంలో జెండా పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ బాదావత్ శాంతి పాల్గొని ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఎంపీటీసీ కూనస వీరభద్రం, రుక్మిణి, ముక్తి సరస్వతి, ఆర్తి మక్కడ్, ఆరిఫ్‌ఖాన్, ఏఈ వసంత తదితరులు పాల్గొన్నారు. హెచ్ఆర్‌పీవీప





ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. హెచ్ఆర్‌పీవీప మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం రుద్రంపూర్ హైస్కూల్‌లో హెచ్ఎం జే.లక్ష్మీ చేతుల మీదుగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. నిమ్మల రాజు, మంతెన నరసింహారావు, టీచర్లు పాల్గొన్నారు. మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఫాదర్ జయరాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులకు దేశభక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వీవీ జోష్, బ్రదర్ జోసెఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వెంకటేష్ కాలనీ



పంచాయతీలో సర్పంచ్ రతన్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ అధికారిగా ఎంపీవో గుంటి సత్యనారాయణ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



## మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 15 - ప్రభాతవార్త:



మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో జాతీయ జెండా పండుగ జరిగింది. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తన మనుమడు చిన్నారి కొల్లు కియాన్స్‌కు జాతీయ జెండాతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, ఆయమ్మలు మణి, పద్మ, మల్లమ్మ, తల్లులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు క్యాంపు కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జలగం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. త్రివేణిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. చిన్నారుల దేశనాయకుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి, సీఈఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు పాల్గొన్నారు.

# ఏకతాటిపై జెండా పండుగ

## - జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అంజయ్యనాయుడు

కొత్తగూడెం, ఆగష్టు 15 - ప్రభాతవార్త: అందరూ ఏకమయ్యారు... జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. 75వ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని





బాబూక్యాంప్ బీసీ టీ2 టైప్ క్వార్టర్ల కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్లతో కలిసి అబ్దుల్‌గని ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్, సింగరేణి మాజీ అధికారి అంజయ్య నాయుడు పాల్గొని పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. బ్రహ్మకుమారీలు బీకే మహేశ్వరి, పాల్ అగస్టిన్, జైకర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, కనకరాజు, రాజు వీర్, శంకర్, జాన్సన్, అఫ్రోజ్, మోహన్, కాలనీ వాసులు పాల్గొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో జెండా పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో వీణ, సాయి, నాగుల రవికుమార్, తలగంపల రవి, కల్యాణ్‌లు పాల్గొన్నారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో పలుచోట్ల పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్‌నాయక్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. నాయకులు నరేంద్రబాబు,



కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, పవన్‌కుమార్, బాలకృష్ణ, రాంసింగ్‌లు పాల్గొన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌ల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.

## పాల్వంచలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

పాల్వంచ, ఆగష్టు 15 - ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ సొసైటీ కార్యాలయంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారని, వారి ఆశయాలకు అనుగుణంగా అందరూ దేశ సమైక్యత, సమగ్రతలకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, సామా జనార్ధన్‌రెడ్డి, చౌగాని పాపారావు, జరపన సీతారాంబాబు, టీఆర్ఎస్ నాయకులు మల్లెల శ్రీరాంమూర్తి, కనగాల నారాయణరావు, యర్రంశెట్టి మధుసూధన్‌రావు, కాల్వ ప్రకాష్‌రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. నాయకులు వీరయ్య చౌదరి, భూక్యా రాములు, రాము నాయక్, చారి, వేమారెడ్డిలు పాల్గొన్నారు. పట్టణంలోని బాపూజీనగర్, మహాత్మాగాంధీ ఫౌండేషన్, సాయిబాబా గుడిపక్కన వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వర్తక సంఘం నాయకులు పెండ్యాల కృష్ణ, తాటికొండ సురేష్, జూపల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో పాల్వంచలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, లలిత, కుమారి, మర్తామ్మ, సతీష్‌లు పాల్గొన్నారు. పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో సీఈ రవీందర్‌కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్ఈలు సంజీవయ్య, మోక్షవీర్, కృష్ణ, వరప్రసాద్, అనీల్‌కుమార్, సుధాకర్, రామారావు, జంగయ్య, సీఐ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జెండాను ఎగురవేసిన డైరెక్టర్లు

కొత్తగూడెం, ఆగష్టు 15 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ ప్రధాన కార్యాలయం, ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్లు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. సంస్థలో 58 ఏళ్లకు ముందే 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిందని, 1947 వరకు 35 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిందని, కాగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ 75 ఏళ్ల మన







కంపెనీ 1581 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి, దక్షిణాది రాష్ట్రాల్లోని దాదాపు 15 ముఖ్యమైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అందిస్తూ జాతికి వెలుగులు పంపించిందన్నారు. కొత్తగా ఏర్పడిన మన తెలంగాణను మనం అభివృద్ధిలో నడిపించాలని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా బొగ్గును అందించాలని భావించి సీఎం కేసీఆర్ దిశానిర్దేశం, నవాకారంతో సంస్థను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామన్నారు. 2014లో సింగరేణి బొగ్గు ఉత్పత్తి 50 మిలియన్ టన్నులు ఉంటే అది గత 8 ఏళ్లలో 30 శాతం వృద్ధిని సాధించి ఇప్పుడు 65 మిలియన్ టన్నులకు చేరిందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంసా పత్రాలను అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జీఎం పర్సనల్ బసవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు చంద్రశేఖర్, డైరెక్టర్ (పా) బలరాం, జీఎం పర్సనల్ ఆనందరావు, జీఎం సీపీపీ నాగభూషణ్‌రెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, సీఎంవోఏఐ అధ్యక్షుడు వీవీ మధుకర్, కార్పొరేట్‌లోని వివిధ శాఖల జీఎంలు, ఇతర కార్పొరేట్‌లోని విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన స్వాతంత్ర్య వేడుకలు






## నేటి సామూహిక జాతీయ గీతాలాపనను జయప్రదం చేయండి

**సీఐ రాజ్ గోపాల్**

*పినపాక, ఆగష్టు 15, ప్రభాతవార్త:*



స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకునే వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నేడు (మంగళవారం) మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ,పౌరులు పాల్గొని జయప్రదం చేయాలని ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు జరిగే సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వతంత్ర స్ఫూర్తిని నింపాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతుందని ఇట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని కోరారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*పినపాక, ఆగష్టు 15, ప్రభాతవార్త:*



75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఏడూళ్ల బయ్యారం పోలీస్ కార్యాలయంలో సీఐ రాజ్‌గోపాల్ తదితర ప్రభుత్వ కార్యాలయాలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా కా ర్యాలయాల్లో జరిగిన స్వతంత్ర వేడుకలలో వారు అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ప్రసంశా పత్రాలు అందుకున్న ఎంపీఓ, జీపీ కార్యదర్శులు

*పినపాక, ఆగష్టు 15, ప్రభాతవార్త:*



స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అధికారులు అందించిన సేవలకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా లు మండలంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులను అభినందిస్తూ సోమవారం ప్రసంశా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పినపాక మండల పంచాయతీ అధికారులు బత్తిని శ్రీనివాసరావు, టి. కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కార్యదర్శి హరీశ్, సీతంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్‌ల, రెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి సాంబశివరావులతో పాటు వెలుగు ఏపీఎం జ్యోతికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంశా పత్రాలను అందజేశారు.

# ముచ్చన్నెల జెండా రెపరెపలు

**- మణుగూరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు15 :*



భారత స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మణుగూరు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతివాడలో ముచ్చన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు, అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వాహకులు, పార్టీల నేతలు, విద్యాసంస్థల యజమాన్యాలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు జ్యూడిసియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు కొత్తగూడెం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం జక్కం రమేష్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మాధవి, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో ఏడూళ్లబయ్యారం సీఐ బి.రాజగోపాల్, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ ముత్యం రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.నాగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం విజయకుమారి, ఆర్టీసీ డిపో నందు మేనేజర్ శ్రీనివాసరావు, మణుగూరు లయన్స్ భవన్‌లో అధ్యక్షులు దండా రాధాకృష్ణ, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో దోసపాటి వెంకటేశ్వరరావు, ముత్యాలమ్మనగర్ గ్రామంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముత్యం బాబు, మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయం, ఐఎన్‌టీయూసీ కార్యాలయం, ట్రాలీ, ఆటో, టాటా మ్యాజిక్, కోల్ ట్రాన్స్‌పోర్టు, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాల్లో, సీపీఐ, సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల నేతలు, మణుగూరు ఏరియా యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా యూనియన్ల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు జెండాలు ఎగురవేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ప్రగతిలో సింగరేణి భూమిక కీలకం

**- రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే తొలి ప్రాధాన్యత**

**- మణుగూరు ఏరియాలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు**

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం జక్కం రమేష్**

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు15 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీ హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సింగరేణి సంస్థ భూమిక కీలకమైందన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యమని, ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలనే కాక అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టికృషితో అధిగమించాలన్నారు. కొత్తగనుల ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయన్నారు. మణుగూరు ఏరియాలో సీఎస్ఆర్ నిధులతో పరిసర గ్రామాలలో అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాధకత విషయంలో మణుగూరు ఏరియాపై ఎంతో నమ్మకం ఉందని, ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసిన నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించడం ద్వారా ఏరియా ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. అదేవిధంగా సామాజిక బాధ్యతలో సింగరేణి సంస్థ ముందంజలో ఉందని, నిరుద్యోగ యువతకు, సింగరేణీయుల, మాజీ సింగరేణి కార్మికుల పిల్లలకు, మహిళలకు వృత్తివిద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏరియాలో యోగా, హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, సేవాసమితి అధ్యక్షురాలు వాణి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి.వెంకటేశ్వర్లు, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు ఎం.నర్సిరెడ్డి, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, ఎండీ.రజాక్‌పాషా, ప్రాజెక్టు ఇంజినీర్ తిరుమలరావు, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ముచ్చన్నెల జెండా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో వైభవంగా నిర్వహించారు. అన్నిప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పాఠశాలల్లో, ప్రతీఇంట జాతీయ జెండా రెపరెపలాడింది. కరకగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళిక జాతీయ జెండాను ఆవిష్కరించగా. తహసీల్ కార్యాలయంలో తహశీల్దార్ ఉషాశారద, స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ నాగబిక్ష్యం, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఊకే రామనాథం జాతీయ జెండాను ఆవి ష్కరించారు.. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహనీ యుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితం అని గుర్తుచేశారు. ఎంపిడివో శ్రీను, ఎంపివో చిరంజీవి, ఆర్ఐ షేక్ హుస్సేన్, రాజు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం

**చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో ఘటన**

**ఆవిష్కరిస్తుండగా నేలరాలిన జాతీయ జెండా**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



దేశమంతటా 76 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలును ఘనంగా నిర్వహిస్తుంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఓ పాఠశాలలో జాతీయ జెండాకు అవమానం ఎదురైంది. సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పుర్కరించుకొని చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జగన్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న క్రమంలో జాతీయ జెండా నేల రాలింది. వెంటనే జెండాను తీసి మరల జెండాకర్రకు సరిచేసి ఎగురవేశారు జెండాకు ఉపయోగించిన తాడు, జెండా కూడా పాతది కావడం వల్ల ఇలా జరిగిందని అక్కడికి వచ్చిన గ్రామస్తులు తెలిపారు. భాధ్యతగల ప్రధానోపాధ్యాయుడు జాతీయ జెండాకు అవమానం జరిగేలా వ్యవహరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

# స్వాతంత్ర్య ఫలాలు భావి తరాలకు అందేలా చూడాలి : ఎమ్మెల్యే





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఎందరో వీరుల త్యాగం, ఆత్మబలి దానాల ఫలితమే మనం ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమని వాటి ఫలాలను భావి తరాలకు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భం ఇదని, ఈ చారిత్రక సంబంధాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేసిందని, . జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, జెడ్పీటీసీ వాంగుడోత్ ఉమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### వజ్రోత్సవ వేడుకల్లో ఇల్లెందు కోర్టులు

స్వాతంత్ర్య సముపార్జనలో, రాజ్యాంగ రచనలో, న్యాయవాదుల పాత్ర అమోఘమని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధుల గురించి సంపూర్ణ అవగాహన ఉన్న మనం సమాజానికి ఎంతో నేర్పించాల్సిన అవసరం ఉందని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. కోర్టు ఆవరణలో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని మాత్రం చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎంతో దేశభక్తితో జరుపుకోవడం విశేషమన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ జనమంచి కోర్టులో మొదటిసారి జెండా ఆవిష్కరించి, అనంతరం ఇరువురు న్యాయమూర్తులు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్ గౌరవ వందన సమర్పణ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఇందిరా, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

### సింగరేణిలో వజ్రోత్సవ వేడుకలు

సింగరేణి ఇల్లెందు ఏరియాలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు జీఎం కార్యాలయం, సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వేడుకల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. సింగరేణి సెక్యూరిటీ, స్కౌట్స్, ఎన్‌సీసీ విద్యార్థులు మార్చిపాస్ట్ చేయగా, గౌరవ వందనం స్వీకరించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ఘననీయంగా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఇల్లెందు ఏరియాకు ఏటేటా నిర్దేశించిన ఉత్పత్తిని అధిగమిస్తూ అన్ని ఏరియాల కంటే ఉత్పత్తిలో ముందుకు పోతుందని దానికి సహకరించిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. ఏరియాలో నూతన ఓసీ ఏర్పాటు చేసి ఇల్లెందుకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులను సన్మానించారు. సింగరేణి పాఠశాల మెరిట్ విద్యార్థులను సత్కరించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి, ఎస్వోటూజీఎం బండి వెంకటయ్య, ఏరియా ఏజీఎం(ఇఅండ్ఎం) ప్రభాకరరావు, రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ప్రాజెక్టు అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, బండి సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏజీఎం (ఐఇ) ఎం.గిరిధరరావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ డి.ఆదినారాయణ, డీజీఎం ఎం.నరసింహారావు, డీజీఎం ఫైనాన్స్ ఎకౌంట్స్ బి.వెంకటరామచంద్ర, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పిట్ కార్యదర్శి కెవి రామకృష్ణ, సెక్యూరిటీ అధికారి పూర్ణచందర్, అధికారులు అంజిరెడ్డి, భాస్కర్, క్రిష్టఫర్, బాలాజినాయుడు, ధనుంజయరెడ్డి, ఆనంద్, రమేష్, హెచ్ఎం తిప్పర్తి వెంకటేశ్వర్లు, శ్రీహరి, కృష్ణస్వరూప్, సుధాకర్ పాల్గొన్నారు.




## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఇల్లెందు టౌన్, ప్రభాతావర్త:

ఇల్లెందు పురపాకంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది త్యాగదనులు తమ ప్రాణాలను అర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి భారతీయుడు దేశభక్తిని కలిగిఉండాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను అర్పించిన వారిని స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ అంకుశ్ షావళి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడుదాం

ఇల్లెందు టౌన్, ప్రభాతావతర్త:



జర్నలిస్టుల సమస్యలపై పోరాడుదామని సీనియర్ జర్నలిస్టు అన్నారపు వెంకటేశ్వర్లు, కేవి. గుర్రం రాజేశ్‌లు అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతో ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రాయితీలను ఇప్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జర్నలిస్టులందరూ ఐక్యంగా ద్విచక్ర వాహన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జర్నిలిస్టులు పాల్గొన్నారు.

## ఉత్తమ వార్డు కౌన్సిలర్‌గా కుమ్మరి రవీందర్



ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:

ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగ ప్రజాప్రతి నిధులను,స్వచ్ఛంద సేవకులను ఎంపిక చేయటం ఆనవాయితి . ఈ ఏడాది ఇల్లందు పట్టణలోని 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ఎంపికయ్యాడు. కలెక్టర్ అనుదీస్,ప్రభుత్వ చీప్ విప్ రేగ కాంతరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు రావటం పట్ల మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,వైస్ ఛైర్మన్ జానీ,కమీషనర్ సాల్మన్,ఇతర కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,పట్టణ ప్రముఖులు,స్నేహితులు అయనను ఆభినందించారు.

## గ్రామాలల్లో తీజ్ పండుగ

టేకులపల్లి,ఆగస్టు15 ప్రభాతవార్త:

బంజారాల సంస్కృతి తీజ్ పండుగను బంజారా గిరిజన సంప్రదాయలతో తీజ్ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. బంజారాల సాంస్కృతిక, సాంప్రాదాయాలకు ప్రతీకగా జరుపుకుంటున్న తీజ్ వేడుకలలో పలువురు నాయకులు తూర్పుగూడెంలో ఇల్లందు మార్కెట్ యార్డు చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్,కుంటల్ల,కొత్తతండా జిలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అద్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ రామానాయక్, కిషన్‌నాయక్, మండల అద్యక్ష కార్యదర్శులు ప్రసాద్,బోడ బాలునాయక్, జాటోత్ నరేష్,లక్కినేని శ్యాం,శివకృష్ణ, పాల్గొన్నారు.

## పాఠశాల భవనం ప్రారంభం

టేకులపల్లి,ఆగస్టు15 ప్రభాతవార్త:

మండలంలోని ముత్యాలంపాడులో పాఠశాల భవనంను రాంపూరం సర్పంచ్ భూక్య ఇందిరా, ఎంపీటీసీ బానోత్ సరోజినిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లకావత్ లక్ష్మణ్,కె. ప్రసాద్, ఉపసర్పంచ్ రవి, చైర్మన్ సుక్యా,విద్యార్థిని విద్యార్ధుల తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న సంజీవ్‌నాయక్



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండల పరిధిలోని పోచారంలో సోమవారం జరిగిన తీజ్ వేడుకల ముగింపు కార్యక్రమంలో సేవాలాల్ సేన అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారి మంగీలాల్ చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహిళల కోరిక మేరకు నృత్యం చేశారు. కార్యక్రమంలో ఇస్లావత్ సతీష్, రమేష్‌నాయక్, అనిల్, రాంచందర్‌నాయక్, మాలోత్ శివ, సుధాకర్, రమేష్‌రాథోడ్, శ్యామ్ రాథోడ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పతాకావిష్కరణ చేసిన స్వాతంత్ర పోరాట యోధుడు



ఇల్లెందు, ప్రభాతవార్త :

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఇల్లెందు పట్టణంలోని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధుడు సుందర్‌లాల్‌తో జాతీయ జెండాను ఆవిష్కరింప చేశారు. బిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా పిలువబడే దేశ సంస్కృతి సాంప్రదాయాలకు మరోమారు అద్దం పట్టేలా మౌలానా ఇనాయతుల్లా, ఫాదర్ జేమ్స్ చాకో, పూజారి ప్రసన్న లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, రైతు సమితి అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ కౌన్సిలర్‌గా కడకంచి పద్మ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

వజ్రోత్సవ వేడుకల్లో బాగంగా ఇల్లెందు పురపాలకానికి చెందిన 13 వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ ఉత్తమ కౌన్సిలర్‌గా అవార్డును స్వీకరించింది. వజ్రోత్సవ వేడకల్లో బాగంగా కొత్తగూడెంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, వీప్ రేగాకాంతారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు పద్మ. నిత్యం ప్రజా సమస్యలకై పోరాడుతూ కౌన్సిలర్‌గా వార్డు సభ్యల ఇబ్బందులను తెలుసుకుంటూ పరిష్కరించే కడకంచి పద్మకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడం పట్ల ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రవు హర్షం వ్యక్తం చేశారు.

## కన్నుల పండగగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

గుండాల, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండలంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండగగా నిర్వహించారు. ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 75 సంవత్సరాలు పూర్తికావస్తుండటంతో ఘణంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ కావడంతో ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకాలను ఎగరవేసారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా పండుగను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎమ్ ధనమ్మ, స్టాఫ్ నర్సు స్వాతిలకు కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుల చేతులమీదుగా వారికి ప్రశంసాపత్రాలను అందజేసారు. తాపిమేస్త్రి సంఘం అధ్వర్యంలో సంత ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో అధికార్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై త్రివర్ణ జెండాలతో రెపరెపలు





దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ బ్యాంకులు, పాఠశాలలల్లో జాతీయ జెండా రెపరెప లాడింది. స్వాతంత్ర్య వజ్రొత్సవాలలో భాగంగా 75 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ యం.రామకృష్ణారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి, భారత జాతీయ ఐక్యతను చాటారు. మండలంలోని అన్ని కార్యాలయాల్లో ఆయా ప్రభుత్వ అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు దేశనాయకుల వేషాధారణతో పలువురిని ఆకర్షించారు. ఉదయాన్నే పట్టణంలో జాతీయతా భావాన్ని చాటుతూ ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలు గీతాంజలి, ఎయిమ్ మోడల్ స్కూల్స్ విద్యార్థులు విడివిడిగా ర్యాలీ చేయగా గీతాంజలి విద్యాలయం యాజమాన్యం 75 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

మందలపల్లికి చెందిన అంబేద్కర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 75 ఆటోలు, కార్లతో జాతీయ జెండాలను పట్టుకొని పట్టణంలో ప్రధర్శన చేశారు. అదేవిధంగా 75 మీటర్ల పొడవు కలిగిన జాతీయజెండాను నాయకపోడు సంఘం మండల అధ్యక్షుడు రావుల రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టనంలో ప్రధర్శన చేసి, న్యాయమైన రాజ్యాంగ హక్కులు కల్పించాలని కోరారు. ఆధ్యాంతం మండలంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

# మండల వ్యాప్తంగా వజ్రోత్సవ సంబురం





అశ్వారావుపేట టౌన్/ రూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త

మండలంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, వివిధ సంఘాలు, పలు కూడలిల వద్ద త్రివర్ణపతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని అశ్వారావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అట్టం రమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ బాలకృష్ణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చల్లా



ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంఇఓ కార్యాలయం వద్ద ఎంఇఓ కృష్ణయ్య, ఎస్‌టిఓ కార్యాలయం వద్ద, స్త్రీ శకి ్త భవనం వద్ద, రింగ్‌రోడ్ సెంటర్‌లో, గాంధీబొమ్మ సెంటర్, హౌసింగ్ కార్యాలయం, నారాయణపురం సొసైటీ వద్ద, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, పంచాయతీ కార్యాలయాల వద్ద, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు కూడలిలో, మండలంలోని పాత అల్లిగూడెం, ఊట్లపల్లి, నారాయణపురం, పేరాయిగూడెం, ఆసుపాక తదితర పంచాయతీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా బాధ్యులు జెండా ఆవిష్కరణలు చేసి స్వాతంత్ర్యదినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా

గుర్తుచేసుకున్నారు. పలు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీ, కార్లతో ర్యాలీ, వ్యాన్‌లతో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. అదే విధంగా విద్యార్థులు జాతీయ జెండాలతో వేషధారణలతో ప్రదర్శనలు



జరిపారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో:

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎస్‌ఐ చల్లా అరుణ, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఉద్యమ నాయకులు ముబారక్‌బాబ, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో: స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తోకల హరీష్ గుప్త ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు అంబరాన్నటంటాయి. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరు కాగా దేశభక్తితో కూడిన పాటలతో చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగబాబు, బండి సురేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు శీమకుర్తి



శ్రీనివాసరావు, పాశం రామారావు, అప్పారావు, కపలాల శ్రీనివాసరావు, వలీపాషా తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో:

ఆదర్శప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు



వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కాగా అధ్యక్షుడు బి మోహన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం క్లబ్‌కు సంబంధించి డైరీలను ఆవిష్కరించారు.

ఐక్యత ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో:

నూతనంగా ఏర్పడిన ఐక్యత ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు రాఘవేంద్రరావు ఆధ్వరనయంలో జెండా ఆవిష్కరణ చేశారు.

జయశంకర్ ప్రెస్‌క్లబ్:

జయశంకర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరిపారు. క్లబ్ ఉపాధ్యక్షుడు ముజాఫర్‌ఖాన్ జెండా ఆవిష్కరణ చేయగా వాసు, మౌలాలి, వెంకటేశ్వరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద పంద్రాగస్టు వేడుకలు

### పంచాయతీ కార్మికులకు చీరలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగుర వేసి అనంతరం పంచాయతీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్



అద్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, కృష్ణ, మోహన్‌రావు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వాసవిక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## స్వతంత్ర్య సమరయోధుడిని సత్కరిస్తున్న గ్రామస్థులు

దమ్మపేట రూరల్ ,ఆగష్టు15 ప్రభాతవార్త :



94 సంవత్సరాల వయోవృద్ధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అత్యం వెంకట రావు ని స్థానిక గ్రామస్థులు చిన్నంశెట్టి సత్యనారాయణ (మాజీ ఉపసర్పంచ్) తన మిత్రులతో కలిసి సోమవారం ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించి , పూలమాలతో గౌరవించారు.అనంతరం పాలు ,పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి ఆనాడు దేశనాయకులు చేసిన పోరాటంలో స్థానిక గ్రామస్థులు పాల్గొనడం అద్భుతమైతే, వారిని ఈ తరానికి చెందిన వారం కూడా భౌతికంగా చూడగలగడం ఎంతో అధృష్టంగా భావించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల సందర్భంగా శాలువాతో సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కోరుకొండ భాస్కర్, చిట్టిబాబు, యార్లగడ్డబాబు, జ్ఞానదృష్టి రంగారావు, వలసాల నర్సింహారావు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



దమ్మపేట రూరల్ ,ఆగష్టు15 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి రామభద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడిచిన సందర్భంగా జరుపుకుంటున్న వజ్రొత్సవాలలో భాగంగా దేశ నాయకులు మహాత్మాగాంధీజి, పొట్టిశ్రీరాముల విగ్రహాల వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జాతీయ జెండా ఎగురవేసి భారతీయ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల పోరాటఫలితమే ఈ నాటి స్వేచ్చా, స్వాతంత్ర్యాలన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెశిడెంట్ దారా మల్లిఖార్జునరావు, దారా ప్రసాద్, సాయి, నారాయణ మూర్తి, వాసు, సత్యనారాయణ, వీరేశ్వరరావు, సోమేశ్వర రావు, దారా రాంబాబు, డాక్టర్ కృష్ణ, చక్రదరరావు తదితరులున్నారు.

## దమ్మపేటలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:

౨ మండల పరిధిలోని పలు గ్రామాలో ్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రవణ్‌కుమార్, ఇతరప్రభుత్వం కార్యాలయాల్లోవద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగుర వేసి , ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హరితహారంలో కొబ్బరి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, యూనిస్‌ఖాన్, దొడ్డాకుల రాజేశ్వరావు, కార్యదర్శి దొడ్డ రమేష్, ప్రిన్సిపాల్ హరిత, అబ్దుల్‌జిన్నా, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కారేపల్లి, ఆగష్టు 15, ప్రబాతవార్త

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రమైన కారేపల్లితోపాటు అన్ని పంచాయతీల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాలు, మండల ప్రజాపరిషత్, ఎంఆర్ఓ, పోలీసు, అటవీశాఖా కార్యాలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు కారేపల్లి ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మాలోతు శకుంతల, మండల తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీలా ్దర రవికుమార్, ఎంఆర్సిలో డిపి లక్ష్మీ, అటవీ కార్యాలయంలో రేంజర్ సిద్దార్ద రెడ్డి, ఎపిఎం కార్యాలయంలో విజేత సమాఖ్య లీడర్ సుహాసిని, కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, కెజిబివిలో ఝాన్సీ సౌజన్య, మోడల్ ఆదర్శ పాఠశాలలో జమీద్ అక్తర్, మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో, సినిమా హాల్‌సెంటర్ వద్ద ఫెలోషిప్ వ్యవస్థాపకులు మదుసూధన్‌రావుతోపాటు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పగడాల మంజుల, వివిధ ఆటోయూనియన్లు ఆధ్వర్యంలో బస్టాండ్, పోలీసు స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని



ఎగురవేసి స్వీట్లను పంపిణీ చేసారు పలు సాంస్కఋతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసారు. కాగా మోడల్ పాఠశాలలో విద్యార్లుచే నిర్వహించిన ప్యాషన్ షో ఆహుతులను అలరించింది. విద్యార్దులు బారతమాత, వివిధ జాతీయ నాయకుల గెటప్‌లతో ఆహ్లాదింపచేసారు.

### మాదారంలో వేడుకలు

75వ దినోత్సవ స్వాతంత్ర్య వ జ్రోత్సవ వేడుకలను సోమవారం మాదారం పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పంచాయతీలో అబివృద్ది పనులు జరుగుతున్నా యన్నారు. పంచాయతీలో 20 సిసి అంతర రహదారులను ఏర్పాటుచేసామన్నారు ప్రధానవీదుల్లో డ్రైనేజీ సౌకర ్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు మాదారం డోలమైట్‌యాజమాన్యం సహకారంతో 16 ఎకరాలలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. 20 వేల మొక్కలకు పైగా నాటటంతోపాటు వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామాభివృధ ి్దలో ప్రతి ఒక్కరు అందిస్తున్న సహకారం పట్ల ధన్యవాదాలు తెలిపారు జిల్లాలోనే మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ నాయక్ ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, బట్టు నరసయ్య, కోయిల శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, కుర్రా శ్రీనివాసరావు, ఎస్‌కె బందెల్లి, ఎస్ నాగేశ్వరరావు, రామదాసు, అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ, జమీలా బేగం,తుమ్మోజు రామ్మూర్తి, కిలారు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వైరా,ఆగస్ట్15,ప్రభాతవార్త:

వైరాలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా క్యాంపు కార్యాలయం నందు బానోతు మదన్‌లాల్ జాతిపిత మహాత్మాగాంధికి



నివాళులు అర్పించి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. భావితరాల భవిష్యత్తు కోసం స్వతంత్ర ఉద్యమం చరిత్ర వారికి తెలిసే విధంగా స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వజ్రోత్సవాలను ఘనంగా ప్రజలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మదినేని సునీత ప్రసాద్, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతబోయిన వెంకటేశ్వరరావు, యంగ్రాతి గోపాలరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మడుపల్లి క్రిష్ణ, నల్గొండ నాని, ఏనుగు హనుమంతరావు, బోడపోతుల బాబు, పాముల వెంకటేశ్వర్లు, మీటు, కిరణ్, మల్లేశ్‌యాదవ్, ఉప్పాల అనంతరామయ్య, ఏలూరి నర్సింహారావు, రంగా సత్యనారాయణ, గుజ్జర్లపూడి దేవరాజు, కారుకొండ బోస్, నాగరాజు, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్‌కుమార్, వల్లెపు రాము, బత్తుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఐ హాస్పిటల్, వేద పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐ హాస్పిటల్‌లో చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వేద పాఠశాలలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ ఎందరో



మహానుభావులు త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ మహానుభావుల ఆశయాలు సాధించడం కోసం అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, నంబూరి మధు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వనమా విశ్వేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, నూకల వాసు, అబ్బూరి రమేష్, చక్రవర్తి, చింతనిప్పు వెంకటయ్య, అన్నదాత వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, కిషన్‌రాయ్, హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైరా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో...

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి.వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ బస్టాండ్ సెంటర్ మధిర రోడ్డులో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక న్యూ బస్టాండ్ నుండి శాంతినగర్, పోలీస్‌స్టేషన్ వరకు ఆటోలపై జాతీయ జెండాలు కట్టి ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తిని చాటారు. అనంతరం స్థానిక ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ మధిర రోడ్డులో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు జి.వెంకటేష్, సూర్యచంద్ర, మిట్టపల్లి కృష్ణ, నాగేశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ సూతకాని జైపాల్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వెంకటపతిరాజు ఎండా ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాములునాయక్, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో, ఏసిపి కార్యాలయంలో ఏసిపి రెహమాన్ జెండా ఎగరవేశారు. సిపిఐ కార్యాలయంలో, బాలుర వసతిగృహంలో వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాందాస్ నాయక్, 1వ వార్డులో కౌన్సిలర్ డేడికుమార్, వేద పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు జెండా ఎగరవేశారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఐ హాస్పిటల్, న్యూలిటిల ఫ్లవర్ స్కూల్ల డైరెక్టర్ కాపా మురళీకృష్ణ జెండా ఎగరవేశారు. గాంధిచౌక్‌లో కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఠాగూర్



విద్యాలయం, మధు విద్యాలయం, వైరా శాఖ గ్రంధాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని గన్నవరం జెడ్పిఎస్ఎస్ స్కూల్‌లో విద్యార్ధులు జాతీయ గీతాలతో నృత్యాలు, ఏకపాత్రాభినయం నెహ్రూ, సీతారామరాజు, రుద్రమదేవి, భరతమాత వేషధారణలతో ప్రదర్శనలు చేశారు. జాతీయ జెండా రంగులతో దుస్తులు ధరించి విద్యార్ధులు చేసిన జాతీయ గీతాలాపన పాటలతో అలరించారు. వివిధ ప్రభుత్వం కార్యాలయాలపై, వాణిజ్య బ్యాంకులపై జెండా ఎగరవేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు నందు న్యూలైఫ్ చిల్డ్రన్ హోమ్‌లో బిషప్ కొరకొప్పు లాజరస్ ఆధ్వర్యంలో సోమవారం భారత 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుధా లాజరస్, భారతి, ఇజ్రాయేలు, విద్యార్ధిని, విద్యార్ధులు, చిల్డ్రన్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు. వైరాలోని ఆటో వర్కర్స్ యూనియన్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ బస్టాండ్ నుండి శాంతినగర్ పోలీస్‌స్టేషన్ వరకు ఆటోలపై, లారీలపై జాతీయ జెండాలు కట్టి ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తిని చాటుకొని వాడవాడలా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## రామకృష్ణ మృతికేసుపై సమగ్ర విచారణ జరగాలి

కారేపల్లి, ఆగష్టు 15, ప్రబాతవార్త



తమ కుమారుడు రామకృష్ణ మృతిపై సమగ్ర విచారణ జరపాలని బ పిల్లలమర్రి నాగేశ్వరరావు అమృతమ్మ వెంకటేష్ అన్నా రు .మంగలితండాకు చెందిన వారు విలేకరులతో మాట్లాడు తూ తమ కుమారుడు ఇటీవల మృతి చెందగా ఆ కేసు చార్జిషీట్‌ను కోర్టు ద్వారా తీసుకున్నట్లు చెప్పారు పోలీసుల విచారణలో వాస్తవాలు బయటకు రాలేదని ఆనాడు మేం ఇచ్చిన పిర్యాదను పట్టించుకోలేదని తెలిపారు. 7గురు అనుమాని తులపై పిర్యాదుచేయగా కేవలం చార్జిషీట్‌లో 5గురినే చూపారని అది కూడా ఆలస్యంగా వారిని అరెస్ట్ చేసారన్నారు తమ కుమారుడు రామకృష్ణ సెల్‌ఫోన్ ఇవ్వలేదని, పోలీసు విచారణలో మరుసటి రోజే ఇచ్చినట్లు చెప్పినట్లు ఆరోపించారు. ఉన్నతాధికారులు పూర్తి స్తాయిలో విచారణ చేసి తమ కుమారుని మృతిపై ఉన్న సందేహాలను తీర్చాలని లేనిచో న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని చెప్పారు

## చెరువుల పరిరక్షణ స్థానికప్రజలదే

కారేపల్లి, ఆగష్టు 15, ప్రబాతవార్త



కేంద్ర ప్రబుత్వం చెరువుల పునరుద్దరణలో భాగంగా ఎంపికచేసిన చెరువులలో అమృత్ సరోవర్‌పథకం నిర్వహిస్తుందని, వాటి పరిరక్షణలో గ్రామస్తులు బాగస్వాములు కావాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. సుబ్బయ్యకుంట వద్ద సోమవారం జాతీయపతాకాన్ని ఎగురవేసారు. మండలంలో ఎంపిక చేసిన చెరువులలో అమృత్ సరోవర్‌పథకం కింద కేంద్రం పునరుద్దరణ కచేపట్టిందన్నారు. విశ్వనాధపల్లి, అప్పాయిగూడెం, సీతారాంపురంలను ఈ పథకం కింద ఎంపికచేసారన్నారు,ఎర్రబోడు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడులలో నూతన చెరువులు ఏర్పాటుచేసే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వచే ్చ ఆగష్టు 15నాటికి ఈ ప్రాజెక్టుల కింద నూరుశాతం పనులు పూర్తిచేస్తామన్నారు. చెరువు పరిసరాలలో ఏర్పాటుచేసిన చెట్లనుపరిరక్షించటంతోపాటు చెత్తచెదారాన్ని చెరువుల్లో వేయవద్దన్నారు ఎంపిక చేసిన చెరువుల్లో పూడికతీత,చెరువు కట్టల బలోపేతం, తూములు అలుగులు మరమ్మత్తుల పనులు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రవికుమార్, ఎస్ఐ కుశకుమార్, ఎంపిటిసి ఉమాశంకర్, సింగరేణి సర్పంచ్ స్రవంతి, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రైతు బందు కన్వీనర్ శ్రీనునాయక్, అడ్డగోడ అయిలయ్య, దేగల ఉపేందర్, పాల్గొన్నారు కారేపల్లి పంచాయతీ మల్టివర్కర్సను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నోట్ బుక్స్, స్పోర్ట్స్ కిట్ వితరణ

వైరా,ఆగస్ట్15,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ పదో తరగతి విద్యార్ధులు అందరికి నోట్ బుక్స్ అందించారు. స్కూల్‌కి రూ.10వేలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ని అందించారు. లయన్ కంటి హాస్పిటల్ నందు లయన్ పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగరవేసి 75 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్బంగా పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఎగరవేయడంతో ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేట్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, డిసి నంబూరి మధు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, వనమా విశ్వేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి, నూకల వాసు, వుంద్రు వరలక్ష్మి, చింతోజు నాగేశ్వరరావు, ఉయ్యూరు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సూతకాని శ్రీకాంత్, నాగేశ్వరరావు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త): సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,కల్లూరి ఏసీపీ ఎన్. వెంకటేష్, ఎస్‌డీఓ సతీష్ కుమార్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండలంలో పలు గ్రామాలలో



ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా పంచాయతీ సర్పంచ్‌లు మరియు ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో జన నేత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి, కంచర్ల రమాదేవి, ఎంపీటీసీలు పొలకుర్తి సునిత రాజు, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మందపాటి వెంకటరెడ్డి, తుమ్మూరు ప్రసాద్‌రావు, చిలకుర్తి కృష్ణమూర్తి, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్ పాషా, మల్లూరి పద్మావతి అంకం రాజు, దూదిపాళ రాంబాబు, అద్దంకి అనీల్ తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## ఉత్తమ కమిషనర్‌గా సుజాతకు మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రదానం

సత్తుపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త): సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కోదూరి సుజాత ఉత్తమ కమిషనర్‌గా ఎంపికైయ్యారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా కలెక్టర్ సమక్షంలో కమిషనర్ సుజాతకు అవార్డు ప్రదానం చేయడం జరిగింది. సత్తుపల్లి మున్సిపాలిటీని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, చైర్మన్ కూసంపూడి మహేష్ మరియు పాలకవర్గం సహాయ, సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తున్నటువంటి కమిషనర్ సుజాతను ఉన్నతాధికారులు ఈమె



సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలోనే ఉత్తమ కమిషనర్‌గా ఎంపికై అవార్డు అందుకున్న కమిషనర్ కోదూరి సుజాతకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్‌లు వీరపనేని రాధిక బాబి, మట్టా ప్రసాద్, షేక్ చాంద్‌పాషా, మల్లూరి పద్మావతి అంకం రాజు, అద్దంకి అనీల్, రఘు, టీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, మరియు మున్సిపాలిటీ సిబ్బంది ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అలాగే కమిషనర్ సుజాతతోపాటు సత్తుపల్లి సుభాష్ యూత్ అధ్యక్షులు పీవీఎల్ ప్రసాద్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు అందించినందుకు ఆయన సేవలు గుర్తించి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సమక్షంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రసాద్‌కు అవార్డు అందజేయడం జరిగింది.

## ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు



పెనుబల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త :: మండల పరిధిలోని వియం. బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మహా అన్నదానం (అన్నదాత భూక్యా ప్రసాద్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 మంది మహిళలకు ఎమ్మెల్యే సండ్ర చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, పాత కారాయిగూడెం



సొసైటి అధ్యక్షులు చింతనిప్పు సత్యం, టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, మండల ఎంపిపి లక్కినేని అలేఖ్య, గౌరవ సలహదారులు లక్కినేని వినీల్‌కుమార్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, పెనుబల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, వియం. బంజర్ ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట ప్రభాకర్‌రావు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజాపరిషత్ అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, యువకులు తదితరులు సండ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### కల్లూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, బ్యాంకులలో 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్, ఎస్సీ వసతి గృహంలో స్టాలిన్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, పంచాయతీ డివిజన్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లవన్‌కుమార్, విద్యుత్ కార్యాలయంలో గణేష్, స్త్రీ శక్తి భవనంలో సంధ్యారాణి, ఎంపిడిఓ కార్యాలయంలో బీరవల్లి రఘు, రైతు వేదికలో దీపిక, సొసైటి కార్యాలయంలో బోబోలు లక్ష్మణరావు, పశువైద్యశాఖ కార్యాలయంలో అనేష్, తహశీల్దార్ కార్యాలయంలో బాబ్జి ప్రసాద్, ఎంఎంసిలో లక్ష్మణరావు, వ్యవసాయ కార్యాలయంలో రూప, సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో ఆనంద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుతుంబాక శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాలలో మాధవరావు, గురుకుల కళాశాలలో శ్రీలత, నీటిపారుదలకార్యాలయంలో లక్ష్మీనారాయణ, పర్యవేక్షణ కార్యాలయంలో ఆనంద్‌కుమార్, ఐసిడిఎస్ కార్యాలయంలో కృష్ణకుమారి, ఆర్‌డిఓ కార్యాలయంలో సీహెచ్. సూర్యనారాయణ తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

### తహశీల్దార్‌కు బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు



పెనుబల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త :: రెవిన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పెనుబల్లి మండల తహశీల్దార్ బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు పొందారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు శాఖలలో ఉత్తమ పర్ఫార్మెన్‌లో భాగంగా అందించే అవార్డులలో రెవిన్యూ శాఖ నుండి పెనుబల్లి మండల తహశీల్దార్ రమాదేవి బెస్ట్ పర్ఫార్మర్‌గా సోమవారం ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ విపి. గౌతమ్ చేతుల మీదుగా అవార్డును పొందారు. మండలంలో గత దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడంతో పాటు ధరణి ద్వారా వేగవంతంగా భూమి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినందుకు తహశీల్దార్‌కు అవార్డు వరించింది. రెవిన్యూ శాఖ ఉద్యోగులతో పాటు పలు పార్టీల నాయకులు పెనుబల్లి తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.




### ఉత్తమ ఎఎన్ఎంగా అరుణిమకు అవార్డు ప్రదానం

తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని పినపాకకు చెందిన ఎఎన్ఎం బి అరుణిమ ఉత్తమ ఎఎన్ఎంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నుండి అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసే అరుణిమ కరోనా సమయంతో పాటు ఆసుపత్రిలో సాధారణ కాన్పులు చేయించటంలో గుర్తింపు పొందారు దీంతో ఆమె ఉత్తమ ఏఎన్ఎంగా ఎంపిక కావడం పట్ల వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్, జ్యోతి, సిహెచ్‌ఓ భాస్కర్, సూపర్వైజర్ కొత్తా పెద్దపుల్లయ్య, హర్షం వెలిబుచ్చారు.

### తల్లాడలో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు

తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో పంద్రాగష్టు వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యాలయం వద్ద పొట్టేటి సంధ్యారాణి, తాహశీల్దార్ కార్యాలయం వద్ద గంటా శ్రీలత, మండల పరిషత్ వద్ద దొడ్డా శ్రీను, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎండి తాజుద్దీన్, పోలీస్‌స్టేషన్ వద్ద పి సురేష్, ఆసుపత్రి వద్ద డాక్టర్ వి నవ్యకాంత్, అటవీశాఖ కార్యాలయం వద్ద రేంజర్ అరవింద్, జాతీయ జెండా ఎగురవేసారు

### రామానుజవరంలో రక్తదాన శిబిరం



తల్లాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామానుజవరంలో ఎంఎల్ఏ సండ్ర జన్మదినాన్ని పురస్కరించుకుని రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి రక్తదాన శిబిరం ఏర్పాటుచేసారు. ముందుగా రక్తదాతలందరికీ పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య, శీలం శివపార్వతి, పలువురు అధికారులు,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

### ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన రేణుక ఎంపిక



సత్తుపల్లి, ఆగస్టు 15, (ప్రభాతవార్త): సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ పంచాయతీ సర్పంచ్ చెట్టుమాల రేణుక ఈశ్వర్ ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా ఎంపికైయ్యారు. 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో సోమవారం జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సర్పంచ్ రేణుకకు అవార్డు ప్రదానం చేశారు. పంచాయతీలో పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ రేణుకను నియోజకవర్గంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గుర్తించి అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ అవార్డు ఎంపిక చేసినందుకు గాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, గ్రామస్థులకు, పాలకవర్గానికి సర్పంచ్ రేణుక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*
75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాలలో భాగంగా సోమవారం నేలకొండపల్లి మండలం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల నందు జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి.





నేలకొండపలి ్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి వజ్జా రమ్య, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్ నందు ఎస్సై జి.స్రవంతి,



సబ్‌ట్రెజరరీకార్యాలయం వద్ద ఎస్‌టివో ఎన్వి కృష్ణారావు, ఎన్ఎస్‌పి సబ్ డివిజన్ వద్ద డిఇ మన్మధరావు, ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆగ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్

జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, రాజారామ్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆగ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మీ, స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద చైర్మన్ కోటి సైదారెడ్డి, నాచేపలి ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, పైనంపలి ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, చెన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, నేలకొండపల్లి సిహెచ్‌సి నందు వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, బోదులబండ పిహెచ్‌సి నందు వైద్యాధికారి డాక్టర్ శంకర్‌కుమార్, స్థానిక వసుంధర ఒకేషనల్ కళాశాల నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరక్టర్ రేగూరి హనుమంతరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ గవర్నర్ కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి జాతీయ జండాలను ఎగురవేసారు. అలాగే, ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు,





ఎస్‌బిహెచ్, ఆంధ్రా బ్యాంక్, ఎన్‌జిబి కార్యాలయాల వద్ద జాతీయ త్రివ ర్ణ పతాకాలను ఎగుర వేసారు. అంతేకాక, మండలంలోని వివిద గ్రామపంచాయతీ కార్యాలయాలు, సొసైటీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సొసైటీల చైర్మన్‌లు, స్థానిక ఆటో స్టాండ్‌లు, వివిద కూడళ్ళ వద్ద పలువురు ప్రముఖులు జాతీయ జండాలను ఎగురవేసారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేసారు.

# వాడవాడల్లో త్రివర్ణ పతకాల ఆవిష్కరణ

*కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*
కామేపల్లిలో 75వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం కన్నులపండువగా



నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి విశిష్టతను వివరించి స్వీట్లు పంపిణీచేశారు.భారీ జాతీయ పతాకం, జాతీయ జెండాలతో గీతాంజలి విద్యాలయం విద్యార్ధిని, విద్యార్థులు, పాధ్యాయులు నిర్వహించిన భారీ ర్యాలీ అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది.దేశ భక్తిని చాటి చెప్పింది.విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు ప్రతి ఒక్కరిని అలరించాయి.వేడుకలను పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోతు సునీతరాందాస్, తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దార్ జి.కృష్ణ,రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి, గ్రంధాలయంలో గ్రంథ పాలకురాలు ఎస్.లలితకుమారి,పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్,కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, హరినవాడ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్



పిడమర్తి ఉపేంద్రమ్మ,ఆర్‌కెపురం పాఠశాలలో హెచ్‌ఎం రత్నకిరణ్, పీహెచ్‌సీలో డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.అదే విధంగా వీఆర్‌ఏల దీక్ష శిబిరం వద్ద వీఆర్‌ఏల సంఘం ప్రతినిధి నాగభూషణం,కామేపల్లి క్రాస్ రోడ్డు ఆటో స్టాండ్‌లో ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, పండితాపురంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల



మల్లిబాబుయాదవ్, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో నారపరాజు దయామణి పతాకాలను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవిఎస్, ఏపీవో ఎ.శ్రీరాణి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు,సొసైటీచైర్మన్ తీర్దాల చిదంబరరావు,సర్పంచ్ జర్పుల రామారావు, కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్,పార్వతి ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్,టీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్, సీనియర్ నాయకులు దీవెల రంగయ్య, భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, వార్డు సభ్యులు కన్నమాల వెంకన్న,రాయల లక్ష్మయ్య, కుమారి, రజిత, ఏఈవో వేదిత తదితరులు



పాల్గొన్నారు.గీతాంజలి విద్యాలయం అధినేత అమిరినేని దయానంద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశభక్తిని చాటుతూ సాంప్రదాయబద్ధంగా అతిపెద్ద జాతీయ పతాకం,జాతీయ జెండాలతో గ్రామ పురవీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీ నిర్వహించడం పట్ల గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.కామేపల్లి కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి పతాకాన్ని ఆవిష్కరించారు.గ్రామపెద్దలు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,సర్పంచ్ కిన్నెర నాగయ్య,కార్యదర్శి వెంకటేశ్వరరావు,బాలికలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.గత ఏడాది కంటే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రెట్టింపు దశలో వజ్రోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించారు.

# ఉత్తమ అంగన్ వాడి టీచర్‌గా దుగ్గి పాపారాణి

*కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం మద్రిగూడెం అంగన్‌వాడి టీచర్ దుగ్గి పాపారాణి ఉత్తమ అంగన్ వాడి టీచర్ అవార్డును పొందారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన 75వ, స్వాతంత్ర్య వేడుకలలో ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు స్థాయిలో బెస్ట్ అంగన్‌వాడి టీచర్‌గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా పాపారాణి అవార్డును స్వీకరించారు.

అవార్డు పొందిన పాపారాణిని సీడీపీవో నారపరాజు దయామణి, సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ,బి.వెంకటమ్మ, ఎం.పార్వతి, కామేపల్లి సర్కిల్‌తో పాటు మండల పరిధిలోని అంగన్‌వాడి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు.






## ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవం

*ముదిగొండ,ఆగస్టు 15, ప్రభాతవార్త :*



మండలంలోని ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎస్సై తోట నాగరాజు సోమవారం ఎగురవేశారు. ..బానిసత్వం నుండి విముక్తి కోసం స్వాతంత్ర్య తేవడానికి ఎంతో మందిమహానీయులు ప్రాణ త్యాగాలు చేశారని మహనీయులను గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చినేటికి 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వజ్రోత్సవాలు నిర్వహించడంజరుగుతుందని ఈ వజ్రోతనసవాలలో ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందారపు లక్ష్మీ వెంకన్న, ఎంపీపీ సామినేనిహరిప్రసాద్, రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్‌కు అవమానం

*ముదిగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త :*



మండలంలోని ఎడవల్లి గ్రామ పంచాయితీలో దళిత సర్పంచ్‌ను టీఆర్ఎస్ నాయకులు అవమానిం చారంటూ కాంగ్రెస్ పార్టీ మండబల ఎస్సీ సెల్ అద్యక్షులు చెరుకుపల్లి రాంబాబు సోమవారం విమర్శించా రు. పోటోకాల్ ప్రకారం గ్రామపంచ ాయితీలో గ్రామ సర్పంచ్ జాతీయ జెండాన్ని ఎగురవేయాల్సి ఉండగా అధికార పార్టీకి చెందిన ఉపసర్పంచ్ తనఅధికార బలంతో కొత్తగా నిర్మించిన పంచాయితీ కార్యాలయం తలుపులు పగలగొట్టి జాతీయ జెండాను,సామాగ్రిని సర్పంచుకు, గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఎటువంటి సమాచారం ఇవకుండా పాత గ్రామపంచాయితీ నందు ఉప సరనపంచ్‌తో జెండాను ఎగురవేయడం దుర్మార్గమైనచర్యని మండిపడ్డారు. దళితులుగా పుట్టినందుకే ఎంపీటీసీకి,గ్రామ సర్పంచ్‌కి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దుర్మార్గానికి ఒడుగెట్టారని తెలిపారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే సీఎల్పీ ఎమ్మెల్యే నేతభట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

## సండ్ర వెంకటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు



*ముదిగొండ,ఆగస్టు 15, ప్రభాతవార్త :*
సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పుట్టినరోజు సందర్భంగా ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి జన్మధిన శుభాకాంక్షలు ఎంపీపీ సామినేని హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బంక మల్లయ్య, చెరుకుపల్లి బిక్షం, సీనియర్ నాయకులు పచ్చ సీతారామయ్య, తన్నీరు శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ మిషనరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న మంత్రి**

**పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం క్రైం, ఆగస్టు 15 - ప్రభాతవార్త: పోలీస్ కమిషనరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా 15 రోజుల పాటు పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. పోలీస్ కమిషనర్ సతీమణి, స్కూల్ చైర్మన్ హృదయ్ మీనన్, పోలీస్ కమిషనర్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శభరీష్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, అడిషనల్ డీసీపీ సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు ఆంజనేయులు, రామోజీ, రమేష్, రవి, ప్రసన్న కుమార్, వెంకట్ స్వామి, ఏవో అక్తరునీసాబేం, సీఐలు అంజలి, సాంబరాజు, తుమ్మ గోపి, ఆర్ఐలు శ్రీనివాస్, రవి, సాంబశివరావు, శ్రీశైలం పాల్గొన్నారు.



## భక్తరామదాసు కళాక్షేత్రంలో కవి సమ్మేళనం

ఖమ్మం ప్రభాతవార్త : భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని నేడు స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కవి సమ్మేళనంలో పాల్గొనదలిచిన కవులు, కవయిత్రులు దేశపు ఘనకీర్తిని , సంస్కృతి, సాంప్రదాయాలను ప్రస్ఫుటించేలా, స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని చరిత్రను వివరించేలా తమ కవితలను వినిపించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఇట్టి కవి సమ్మేళనం మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభమవ ుతుందని, సమ్మేళనంలో పాల్గొనదలిచిన పేర్లు నమోదు చేసుకున్న కవులు భక్తరామదాసు కళాక్షేత్రానికి సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో నేటి వరకు 144 సెక్షన్ అమలు

**- పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైం, ఆగస్టు 15 - ప్రభాతవార్త:



ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లిలో తమ్మినేని కృష్ణయ్య హత్య ఘటన నేపధ్యంలో హత్య జరిగిన ప్రదేశాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని, గుంపులుగా తిరగడం నిషేదమని, నిషేదం ఉన్న నేపద్యంలో వివిధ ర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే అధికారుల పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. హత్యకేసులోని దుండగుల కోసం నాలుగు పోలీస్ బృం దాలు గాలింపు చేపట్టారన్నారు. నింధితులను పట్టుకొని చట్టం ముం దు నిలబెడతామని, క్షేత్ర స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుందని వెల్లడించారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 15 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఓఎస్డీ కార్యాలయంలో కూడా స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ హేమచంద్రాపురంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో వీరులు అలుపెరుగని పోరాటం చేస్తేనే నేటి మన స్వాతంత్ర్యం సిద్దించిందని, మనం పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులు ఎందరో వీరులు వదిలిన తుది శ్వాసల ఫలితమే అన్నారు. జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొని గౌరవ వందనం చేశారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.







# పాలకుల తీరును ప్రశ్నించకుంటే దేశానికి తీవ్రనష్టం

**-రాజ్యాంగస్ఫూర్తికి**

**ప్రజాస్వామ్యవిలువలకు**

**బిజెపి తిలోదకాలు**

**-వజ్రోత్సవాలు మరోమార్పుకు**

**నాందికావాలి**

**స్వాతంత్ర్యవేడుకల అనంతరం**

**విలేకరులతో సిఎల్‌పినేత భట్టివిక్రమార్క**

మధిర,ఆగస్టు15ప్రభాతవార్త

దేశంలో నానాటికి పెరిగిపోతున్న ప్రభుత్వ పాలకుల ప్రజావ్యతిరేక విధానాలు కార్పోరేట్‌అనుకూల పరిస్థితులపై ప్రజలు ప్రశ్నించే స్థితికి రావాల్సిన అవసరం ఉన్నదని లేకుంటే రానున్నకాలంలో అంబానీ,అదాని లాంటి వారి ఆదేశాలకు అనుగునంగా ప్రజలు జీవించాల్సిన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని సిఎల్‌పినేత, మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క ఆవేదన వ్యక్తంచేసారు. సోమవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో బాగంగా తన క్యాంపు కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. మండల పరిధిలోని అందరు అధికారులు, నాయకులతో సమావేశం అయిన అనంతరం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వర్తకం పేరుతో మన దేశంలోకి వచ్చిన ఈస్ట్‌ఇండియా కంపెనీ దేశాన్ని బ్రిటీష్‌వారు ఆధీనంలోకి తీసుకుని రెండువందల ఏళ్ళు మనల్ని బానిసల్లా పాలించి దేశసంపదను దోచుకునిపోయారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచే ్చందుకు మహాత్మగాంధి, నెహ్రూ, సర్దార్‌వల్లభాయ్‌పటేల్, అబుల్‌కలాంఆజాద్, నౌరోజి లాంటి లక్షలమంది నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారని, మరెందరో ప్రాణత్యాగాలు చేసారని, దేశంలోని మతాలు,కులాలు అనేవి లేకుండా ఒకే ఆశయంతో సోదరుల్లా పోరాడారని వారి చరిత్ర అనిర్వచనీయమైనదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రధాని నెహ్రూ దేశంలో ఉన్న సంపదను,వనరులను సద్వినియోగం చేస్తూ ప్రాజెక్టులకు రూపకల్పన చేసి,ప్రజల ఆస్తులుగా ప్రభుత్వఆధీనంలో ఉంచుతూ ప్రజాస్వామ్యవిలువలను ఫరిఢవిల్లేలా చేసారని, ఆతరువాత ఇందిరాగాంధి భూసంస్కరణలు,బ్యాంకులజాతీయీకరణ తో పాటు పారిశ్రామీకీకరణ, వ్యవసాయం, దేశవనరులను ప్రభుత్వరంగంలోనే ఉండేవని, ప్రభుత్వఆధీనంలో అన్నిరంగాలు ఉండడంతో పాటు దేశాభివృద్ధి, ప్రజసంక్షేమంపై రాజ్యాంగనిర్ధేశనం మేరకు నాటి పాలకులు ముందుకుసాగారన్నారు. కాని దురదృష్టవశాత్తు దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపిప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వరంగ సంస్థలను, ఆస్తులను, కార్పోరేట్ శక్తులైన అంబానీ,అదానీలకు కట్టబెడుతూ తెగనమ్ముతూ చేస్తూ నాటి జాతీయోధ్యమ స్ఫూర్తికి భిన్నంగా దేశంలో మతవాద రాజకీయాలతో పాలన సాగిస్తున్నదన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75గడుస్తున్న తరుణంలో మనం పురోగమనం దిశగా అడుగులేస్తున్నామా లేక మరోమారు ఈస్టిండియా కంపెనీలా అంబానీ,అదానీల దయాదాక్షిణ్యాల కింద ఆధారపడాల్సిన దుస్థితికి దిగజారబోతున్నామనా అనేది నేటి తరం ప్రజలు, మేధావులు,యువత ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజాపాలనలో ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక,చట్టవ్యతిరేక, రాజ్యాంగవిలువలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి భిన్నంగా జరుగుతున్నవిషయాలపై ఇప్పటికైనా ప్రశ్నించే పరిస్థితిని పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన ఎందరో త్యాగధనులు, మహానేతలు మనకు అందించిన స్వాతం త్ర్య ఫలాల ఆశయాలను దేశసంపద,వనరులు,ప్రభుత్వరంగసంస్థలను, ప్రజల సంక్షేమాన్ని, అభివృదిపధంలో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాద్యతను గుర్తెరగాలని,వజ్రోత్సవ వేడుకల నుండైనా రానున్న కాలంలోనైనా పాలకులు రాజ్యాంగస్ఫూర్తికి అనుగునంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు చావావేణు, సూరంశెట్టికిశోర్, మిర్యాలరమణ, జిల్లా అధికారప్రతినిధి వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



**చిరువ్యాపారుల పక్షాన ఉంటా-భట్టి :** మధిర పట్టణంలో వీధివ్యాపారులు, బడ్డీకొట్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వారికి నెలరోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుంటే తిరిగి వారికి తానే దుకాణాలను ఏర్పాటుచేసుకునేందుకు మద్దతుగా నిలుస్తానని ఎమ్మెల్యే భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపుచర్యల్లో బాగంగా దుకాణాలను తొలగించేందుకు సిద్దమైన సమయంలో తాను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడానని, ఆయన తనతో ప్రత్యామ్నాయం చూపిన తరువాతే తొలగింపుచేస్తామని తెలిపారన్నారు. కాని ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేకపోవడంతో అనేక కుటుంబాలు రోడ్డునపడ్డాయని ఆయన అన్నారు. నెలరోజుల సమయంలో మధిరపట్టణంలో, బోనకల్ కేంద్రంలో చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని, లేకుంటే తాను వారిపక్షాన ముందుండి దుకాణాలను ఏర్పాటుచేయిస్తానన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త

వజ్రోత్సవ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భద్రకాళి, మండల అభివృద్ధి కార్యాలయంలో యం.పి.పి సున్నం లలిత, యం.పి.డి.ఓ రేవతి, పోలీస్ స్టేషన్లో యస్.ఐ విజయ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రియాంక, మండలంలోని ప ంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్లు పతాకావిష్కరణ గావించి స్వీట్లు పంపిణీ చేశారు. సాంఘిక సంక్షేమ విద్యార్ధులచే గ్రామంలో నిర్వహించిన ర్యాలీలు గ్రామస్తులను ఆకర్షించాయి. జిల్లా కేంద్రంలో కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ చీప్విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా ఉత్తమ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న ఏ.పి.ఓ ప్రమీల, హెడ్కానిస్టేబుల్ రామారావు, ఏ.ఇ.ఓ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ శారారాణిలను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



## జెండాలు పంచారు - మహాత్ములను మరిచారు

అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త

వజ్రోత్సవాల వేళ స్వాతంత్ర్య సమరయోదులకు తీరని అవమానం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 76 వ స్వాతంత్ర్య దినోత్సవాలను వజ్రోత్సవ వేడుకల పేరుతో స్వతంత్ర్య వీరుల త్యాగాలు నేటి తరం ప్రజలకుతెలిసేందుకు 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న జాతీయ నాయకులైన మహాత్మాగాంధీ, నెహ్రూ, సర్వేపల్లిరాధాకృష్ణ విగ్రహాలను పాఠశాల ఉపాధ్యాయులతో సహా స్థానిక అధికారులు సైతం విస్మరించారు. ఈ విగ్రహాలప్రక్కనే బిసి హాస్టల్ ను నిర్వహిస్తున్నారు. ఈ హాస్టల్ లో స్వాతంత్ర్య నోత్సవ వేడుకలు నిర్వహించినాప్రక్కనే ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు కనీసం పూల దండలు వేయటం మరిచారు. అమరుల త్యాగాలను అందరికీ తెలియజేయవలసిన అధికారులే ఇలా వ్యవహరించటం శోచనీయంగా ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

## ఉత్సాహంగా జెండా ఆవిష్కరణలు

బోనకల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :

మండలంలో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ రావూరి రాధిక, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, పోలీస్ స్టేషన్లో ఎస్సై కవిత, స్త్రీ శక్తి భవన్లో మండల సమాఖ్య అజ్మీరా సోనీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి



తాటికొండ శ్రీకాంత్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నళినీశ్రీ, విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ దొండేటి ఉమామహే శ్వరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయితీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు జాతీయ పతా కాన్ని ఎగురవేశారు. తహాశీల్దార్ రావూరి రాధిక మాట్లాడుతూ.... మహానీయుల వలన స్వాతంత్ర్యం లభించిన విషయం మనకందరికి తెలుసునని, వారి దేశభక్తిని మనం అలవచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎస్సై కవిత , జడ్పీటీసీ మోదుగు సుధార్బాబు,తహాశీల్దార్ రావూరి రాధిక, ఎంపీడీవో బొడేపూడి వేణుమాదవ్, ఎస్సై తేజావత్ కవిత, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఈవోఆర్డీ వ్యాకరణం వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రీ, డిప్యూటీ తహాశీల్దార్ సంగు శ్వేతా, ఆర్ఐలు లక్ష్మణ్,సత్యనారాయణ,ఐకెపి ఏపీఎం యద్దనపూడి పద్మలత, ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఏఎస్ఐలు బాలస్వామి,నాగరాజు,ఆయాశాఖల అధికారులు, సిబ్బంది,పలు రాజకీయ

## రైతువేదికలను సద్వినియోగం చేసుకోవాలి



కారేపల్లి, ఆగష్టు 15, ప్రబాతవార్త

వ్యవసాయంలో తగు సూచనలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతువేదికలను సద్వినియోగం చేసుకోవాలని మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్ అన్నారు. రొట్టమాకురేవు రైతువేదిక వద్ద సోమవారం జాతీయ పతాకాలను ఎగురవేసారు. రైతులకు సాగుసూచనలను ఇతర సమాచారాన్ని అందించే క్రమంలో ప్రభుత్వం రైతువేదికలను ఏర్పాటుచేసిందన్నారు వ్యవసాయ సీజన్లో పంటలకు సంబంధించి తగు సమాచారం ఇవ్వటంతోపాటు ఇతర సమస్యలేవైనా ఉంటే సమీక్షించుకునేందుకు వీలుగా రైతు వేదికలు ఏర్పాటుచేసినట్లు చెప్పారు వ్యవసాయ సిబ్బంది రైతువేదికల్లోనే సమావేశాలుఏర్పాటుచేస్తూ ఆయా ప్రాంతాలలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి తగు సూచనలు ఇస్తున్నట్లుచెప్పారు ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా పేరిట అందిస్తున్న ప్రయోజనాలు రైతులకు చేరుతున్నాయా లేదా అనేది ఎప్పటికపుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండేవిదంగా కారేపల్లి సహకార సొసైటీలో ప్రభుత్వ దరలకే ఎరువులు విక్రయిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రేకులగూడెం సర్పంచ్ ఈసం అరుణ, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఈసం బద్రం, బిందె రమేష్ తోటకూరి వెంకటేశ్వర్లు, గుగులోతు మంగ్యానాయక్, ఎఇవో ప్రకాశం పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి కార్యాలయంలో పంద్రాగష్టు వేడుకలు




కారేపల్లి, ఆగష్టు 15, ప్రబాతవార్త

విశాఖపట్టణం స్టీలు ప్లాంటు అనుబంధ సంస్త డోలమైట్ మైన్ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం ముందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి వెంకటేశ్వర్లు, చీఫ్ అడ్వయిజర్ తాతా నారాయణ. అధ్యక్షులు ఆర్ శశిధర్, డి శ్రీరాములు, జె వెంకటేశ్వర్లు, గుర్రం హన్మంతరావు, బి సుందర్, ఎన్ సత్యనారాయణ, పర్యా, బి రమేష్, శ్రీనివాసరావు, కోశాధికారి రఫీష్చెల్లప్పన్ పాల్గొన్నారు

## ఉత్తమ తహశీల్దార్గా చల్లా ప్రసాద్



అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 15 ప్రభాతవార్త:

అశ్వారావుపేట తహశీల్దార్ చల్లా ప్రసాద్ ఉత్తమ తహశీల్దార్గా ఎంపికై ప్రశంశాపత్రం అందుకున్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన పంద్రాగస్టు వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వవిప్ రేగా కాంతారావు, ఎస్పీ డాక్టర్ వినీత్ల సమక్షంలో చల్లా ప్రసాద్ ప్రశంశాపత్రం అందుకున్నారు.

## అఖిలపక్షం ఆద్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

బోనకల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సుభాష్చంద్రబోస్ విగ్రహం వద్ద అఖిలపక్ష నాయకుల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎందరో మహానీయుల ప్రాణ త్యాగానికి ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని,వారిదేశభక్తిని మనం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అద్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,వైసీపీ నాయకులు షేక్ మౌలాలి, రావినూతల మాజీ సర్పంచులు షేక్ వజీర్,గుగులోత్ పంతు, పల్లా సత్యనారాయణ, గోంగూర సత్యనారాయణ,కొమ్మినేని సైదేశ్వరరావు, గోంగూర జ్యోతి, బస్, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు,పండ్లు పంపిణి..

ఇల్లందురూరల్,ప్రభాతవార్త:



వైద్యుడు ఆదెర్ల రవి అధ్వర్యంలో పట్టణంలోని రోగులకు సోమవారం పాలు,పండ్లు పంణిచేశారు రోగులకు పాలు,పండ్లు పంపిణి చేయంట జరిగందన్నారు. పాలు వైద్యశాలో రోగుల ఆరోగ్య పరిస్థితులను ప్రభుత్వ వైద్యుడు కిషోర్ను అడిగి తెలుసుకున్నారు. వైద్యుడు కిషోర్ మాట్లాడుతూ,వజ్రోత్స వాలను పురస్కరించుకోని ఈ రేపు అనగ 17వ తేదిన 75 మందితో రక్తదాన కార్యక్రం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.దైద్యుడు విజ్ఞప్తి మేరకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్,కార్తిక్,సునిల్, ఆజయ్,భరత్, దీపక్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## 100 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్సన..



ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 పూర్తి చేసుకున్న సంర్భరంగ సోమవారం 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను 24 ఏరియాలోని తెలంగాణ ముస్లీం మైనార్టీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ 100 మీటర్ల జాతయ జెండాను ఆవిష్కారించి ప్రత్యేక ఆకర్షణగ నిలిచిచారు.ఈ మేరకు ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు పూర్తి అయిందన్నారు.దేశ స్వాతంత్రం కోసం ఆనాటి దేశ నాయకులు బ్రిటీష్ పాలకులతో ు పోరాటం చేసి,ప్రాణా త్యాగం చేసిన తీరును విద్యార్థులకు తెలియజేశారు.ఇదిఇలా ఉండగ పీఈటీ నజీముద్దీన్ అధ్వర్యంలో విద్యార్థుల చేతే అందరిని అకుట్టుకునే విన్యాసాలను చేయించారు.ఈ పాఠశాల ఉపాధ్యాలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జెండా ఆవిష్కరణలు



టేకులపల్లి,ఆగష్టు15 ప్రభాతవార్త:

మండలంలో 76వ స్వతంత్ర్య దినోత్సవంను పుష్కరించుకోని జెండా ఆవిష్కరణలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వి శ్రీనివాసరావు, స్థానిక పోలీస్ స్టేషన్లో



సీఐ ఆంతోటి వెంకటేశ్వరావు, యంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూక్య రాధ జెండాను ఎగుర వేయగా ముఖ్య అతిధిగా ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ హజరైయ్యారు.,సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విరుగు నరేష్,విద్యాసాగర్, సొసైటి కార్యాలయంలో సొసైటి అద్యక్షుడు ,డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేదర్రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ ఎస్. కల్పన, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలల్లో,



పాఠశాలల్లో ఆయా ప్రధానోపాద్యాయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు , గ్రామ గ్రామన నాయకులు 36 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు ఆవిష్కరణలు చేశారు. ఆనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమాలల్లో ఆయా కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు